Regd No N 45 / M 3813

ఒక అణా

బాల్కనులలో జర్మనీకి చిక్కులు

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

ఫ్రాన్సులో నియంతల విధానపద్ధతి

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా శ ౧౮౬౩ విక్రమసం॥ ఆషాఢ శు॥౧౧ (౬-౧౦-౧౩౪౯ ఫ) సోమవారము సంచిక ౨౧

తుర్కీ రాజ్యము నిర్జీవముగా లేదు

తుర్కీ రష్యాలకు వైరము వెట్టుటకై జర్మనీ పన్నాగములు

తుర్కీ ప్రధాని తీవ్రముగ ఆక్షేపించుట

ఫ్రాన్సును లొంగదీసినతర్వాత జర్మనీయింకను బ్రిటనుపైకి ఎందుకు దండయాత్ర సాగించక ఆలస్యముచేయుచున్నది అని అనేకులు అనుకుచున్నారు బ్రిటనుపైకి దండయాత్ర వెడలవలెనన్న సామాన్యమైనపనికాదు యూరపుఖండమంతటిని ఒకప్పుడు లొంగదీసికొనిన నెపోలియన్‌కూడ బ్రిటనుపైకి దండయాత్ర చేయబోయి పరాజితుడయ్యెను బ్రిటనుకు సేనలను పెద్ద పెద్ద మారణయంత్రములతో పంపవలెనన్న ఓడలపై సముద్రమును దాటించవలసియుండును సముద్రముపై నౌకాబలములో బ్రిటను ఇంతవరకు గూడ అసమానమని ప్రఖ్యాతిగాంచిన అట్టిబ్రిటనుపై కొందరు దాడిచేసిన పరాజయము తప్పకపోవచ్చును ఈ పరాజయము వెంటనే యూరపుఖండములో పోయిన రెండు మూడుకాలములో జర్మనీ సంపాదించిన బెల్జియం హాలెండు ఫ్రాన్సులుకూడ జర్మనీచేతినుండి సులువుగా జారిపోవచ్చును అందువల్ల జర్మనీ మొదట ఈ సామంత రాజ్యములను తనపట్టునుండి వీడిపోకుండునట్లు ఇపుడుగట్టి ఏర్పాట్లు చేసికొనుచుండవచ్చును

జర్మనీ విధానపు ధోరణిచూడగా బ్రిటనుకు బయటినుండి ఎట్టిసహాయమునుగాని రాకుండచేయవలెనని యత్నము చేయుచున్నట్లును తనకు ఎవరును ఈర్ష్యాప్రేరితులై శత్రువులు కాకుండునట్లును అన్ని కట్టుదిట్టములను చేసికొనుటలో జర్మనీయిపుడు నిమగ్నమై శ్రద్ధవహించుచున్నట్లు కనపడును బ్రిటనుకు అమెరికానుండి విమానములును మందుపదార్థములును ఇతరములైనమారణయంత్రములును వచ్చుటకు బ్రిటను యత్నము చేయుచున్న సంగతి మనము చూచియున్నదే. జర్మనీఎత్తుచూడగా అమెరికా నౌకలు పసిఫిక్ సముద్రమునకు వాటికి వేరేపనిపెట్టి బ్రిటనుకు రాకుండ చేయదలచినట్లు కనపడును పసిఫిక్ సముద్రమందలి దీవులపై అమెరికాకు సంబంధమున్నది ఆదీవులు జపానుకు సమీపములో నున్నవి ఇటీవల కొద్దిరోజులక్రింద జపానువారు ఆ పసిఫిక్ దీవులపై ఏదో చర్యగైకొనుటకు కదలినట్లును అందుపై అమెరికా నౌకలు ఆ పసిఫిక్ ప్రాంతమునకు పంపబడినట్లును వచ్చినవార్త ఈ ఎత్తుకు సూచనకావచ్చును అతర్వాతనే యుద్ధశాఖ ఉన్నతాధికారి అమెరికాకు చాలినదానికంటె ఎక్కువైన పదార్థము అంచె వ్వినదానినితప్ప మరి దేనినిగాని విదేశములకు పంపరాదను శాసనముపై అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్టుగారు సంతకముచేసినట్లు వార్తవచ్చెను ఆయుద్ధశాఖాధికారి అమెరికాను చలింపకుండునంతకంటె ఘనానాసామగ్రి ఎక్కువగానున్నదని చెప్పుట సంధిగ్ధమనియు అందుచే అమెరికానుండి ఎవరికిగాని సహాయము పోకుండుటయే దానిఫలితమగుననియు ఆవార్తలో చెప్పబడెను జర్మనీతో యుద్ధముచేయుచున్న దేశముకు అమెరికా సాయము చేయరాదని బెదరింపులనుకూడ జర్మనులు చేయుచున్నారు ఇట్టి బెదరింపును అనగా ఫ్రాన్సు జర్మనీకి లొంగుటకు కొద్దిరోజులక్రింద న్యూఆర్లియన్సు అనుపేరుగల అమెరికా రాష్ట్రములోని జర్మను కన్సలుజనరలు చేసియుండెను దానిపై అమెరికాలో జర్మను ప్రభుత్వపు ప్రతినిధులు అమెరికా ప్రభుత్వపు విధానములను గూర్చియు వైఖరినిగూర్చియు బహిరంగ చర్చను చేయరాదని అమెరికా ప్రభుత్వమువారు జూలై ౨వ తేదినాటికి హెచ్చరించియుండిరి మరల ఇపుడట్టి హెచ్చరిక ఇంకొకటివచ్చినది మధ్య అమెరికా రాష్ట్రములకు జర్మను ప్రభుత్వ ప్రతినిధియగు డాక్టరు ఆవోరిరబేక్ గారు రానున్న అఖిల అమెరికా మహాసభ సందర్భమున ఆ రాష్ట్ర ప్రభుత్వములను జర్మనీకి విరుద్ధములగు ఏవేనిచర్యలలో పాల్గొనవద్దని హెచ్చరిక చేసినారు దానిపై అమెరికా స్టేట్ సెక్రెటరీయగు కార్డల్ హల్ గారు జూలై ౧౨వ తేదినాడు పత్రికాప్రతినిధులతో ముచ్చటించుచు అఖిల అమెరికా రాష్ట్రాలమహాసభ కేవలము అమెరికాలో ప్రజాస్వామిక రాష్ట్రాల వ్యవహారములనుగూర్చి ఆలోచించుకొనుటకు మాత్రమే జరుగుచున్నదనియు అందువల్ల జర్మనులు స్వతంత్రములైన అమెరికా రాష్ట్రములను అవిధముగ బెదరించుట గౌరవము కాదనియు చెప్పినారు

అమెరికాలో ఇంతలో క్రొత్త అధ్యక్షుని ఎన్నిక సమయమువచ్చినది ఈఎన్నికలో రూజ్వెల్టుగారు మరల అమెరికా అధ్యక్షుడుగ నుండరాదని ప్రచారముచేయుచున్న పక్షమువారు బహిరంగ సభలలో అమెరికా ఇరికికొనరాదని ప్రచారముచేయుచున్నారు ఇట్టి పక్షముతో పోటీచేయుటలో రూజ్వెల్టుగారు (రూజ్వెల్టుగారు మరల పోటీచేయదలచిరేయున్నారు) ధారాళముగా బ్రిటనుకు సాయముచేయుటకు ఆటంకము వచ్చును

హవాయిదీవులు ప్రాంతముయొక్క రక్షణకొరకై వద్దనుంచుకొనిన అమెరికా ప్రభుత్వము చేసిన చర్య ముందెరుగదా? ఆ నౌకలు ప్రాంతము జూలై ౧౮ తేదినాటికి ఇంకను హెచ్చింపబడినది హవాయిలోనుండి అమెరికానౌకలు అట్లాంటిక్ సముద్రమునకు పోవని అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్టుగారు జూలై ౯వ తేది పత్రికల ప్రతినిధులతో చెప్పిరి

ప్రజలు-ప్రభుత్వం

ప్రభుత్వమన నేమి?

నేటి ప్రభుత్వవిధానమెద్ది?

ప్రభుత్వములో ప్రజలస్థానము

ప్రజల కర్తవ్యం

మొదలగు విషయములు వాని పరిష్కార విధానములు విపులముగా చర్చింపబడినవి

వెల తపాలావ్యయముతో ౫ అణాలు

వార్షిక మూల్యము రు ౧-౮-౦ లు

ప్రకాశకులు –

దేశోద్ధారక గ్రంథమాల, సికింద్రాబాదు

ప్రస్తుతయుద్ధములో బ్రిటను ఓడినచో అమెరికా సహాయము చేయవలసినదని కోరుచున్నారు ఇంతవరకు బ్రిటిషువారు అమెరికానుండి కోరిన విమానాలన్నియు బ్రిటనుకు చేరినవి ఇంకను ఎక్కువవిమానములకై ఆర్డర్లు బ్రిటిషువారు అమెరికాలోని కంపెనీలకిచ్చియున్నారు

అమెరికాలోకూడ ముందెట్లువచ్చినను సిద్ధముగనుండునట్లు భూసేనలను నౌకాబలమును విమానదళమును సమృద్ధిగా సిద్ధపరచియుంచు ప్రయత్నములు జరుగుచునేయున్నవి అమెరికా శాసనసభయగు కాంగ్రెసుకు జూలై ౧౦వ తేది అధ్యక్షుడు రూజ్వెల్టుగారు పంపిన సందేశములో దేశరక్షణకార్యాలకై ౪౮౦ కోట్ల డాలర్లు మంజూరుచేయవలసినదిగ కోరబడినది ఇంతకుముందు ఈదేశరక్షణకై మొత్తము ౧౧౦౦ లక్షల డాలర్లను అధ్యక్షులవారు కోరినట్లైనది ఈ మొత్తమునంతయు శత్రునౌకల నెదుర్కొనుటకు కావలసినయుద్ధనౌకల నిర్మించుటకును ౧౨౦౦౦౦౦ మంది సైనికులను సకల పరికరములతో సిద్ధము చేయుటకును టాంకులు తుపాకుల మందుసామగ్రి మున్నగునవి ౮౦౦౦౦౦మందిసైనికులకు చాలినంత తయారుచేయించుటకును ఇంతసేనకును కావలసినంత పరికరాదులను తయారుచేసే సౌకర్యాలను ప్రభుత్వసంస్థలకును ఇతరసంస్థలకును కూడ కలిగించుటకును భూసేనశాఖకును నౌకాశాఖకు రవేలువిమానాలను సప్లయి చేయుటకును వినియోగించబడును నోవా స్కోషియాలోను బెర్ముడాలోను అమెరికావారు నౌకాకేంద్రములను విమానకేంద్రములను పెట్టవలెనని అమెరికా శాసనసభ మొదటిశాఖయగు ప్రజాప్రతినిధి సభలోని సైనికోపసంఘముయొక్క ముగురుసభ్యులు సూచించినారు

మొత్తముమీద ఇదంతయు తయారుచేయబడిన తర్వాత అమెరికా బ్రిటనుపక్షమున యుద్ధములోదిగునాయను సంశయము తోచవచ్చును కాని అమెరికా అట్లుచేయదని రూజ్వెల్టుగారు కాంగ్రెసుకుపంపిన సందేశమందే తెలిపినారు

జపాను

కొందరు జర్మనీ యిటలీ రష్యా జపానులు కలిసి యూరోపు ఆసియాలను పంచుకొనుటకు ఒక ఏర్పాటుచేసికొని యుండవచ్చునని ఊహించుచున్నారు అదెంతవరకో ఏమోకాని జపానుమాత్రము దూరప్రాచ్యమంతయు తన అధికారాధీనములో నుండవలెనని యత్నించుచు తదనుగుణచర్యలనే సాగించుచున్నది ఇండోచైనా ఆక్రమణమునకై జపాను ఇటీవలదిగిన సంగతిని అందరును చూచియేయున్నారు చైనాకు ఎక్కడినుండిగాని ఆయుధసామగ్రి చేరకుండచేసి చైనాను సాంతము దిగమ్రింగవలెననికూడ జపాను యత్నించుచున్నది ఈ సందర్భమున బర్మామీదుగా చైనాకు ఎట్టి యుద్ధసామగ్రి రాకుండ జపాను బ్రిటనును కోరినసంగతియు దానికి బ్రిటనుఇచ్చినజవాబు అసంతృప్తికరముగా నున్నదని జపాను విదేశాంగమంత్రి తెలియజేసినట్లును గత వారములో చదివియుంటిమి ఇపుడు బ్రిటిషువారు జపానువారి కోరికను సామాన్యత అంగీకరించుటకు నిశ్చయించినట్లు జపానువిదేశాంగమంత్రి అరిటాగారికి జపానుముఖ్యపట్టణమగు టోకియోనగరమందు బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధియగు సర్ రాబర్టు క్రెగీ గారు తెలిపినారు దూరప్రాచ్యములలో బ్రిటిషువారి రాజ్యమును ఇతరదేశములతో యుద్ధములో ఇరికించి ఆ అదనులో తాను బ్రిటనుపై పడవలెనని జర్మనీ ఉద్దేశమై యుండవచ్చును అట్టి చిక్కుల కవకాశమీయకుండ మెలగుటతోనే యున్నదనవచ్చును

కాని ఈలోగా జూలై ౯వ తేదినాడు హాంగ్‌కాంగ్‌లోను బ్రిటిషుఓడ మందుసామగ్రితో చైనాలోని ఫ్రెంచివారిదగు టీన్సినుండి హైఫాంగు రేవులోని ఫ్రెంచిప్రదేశమునకు పోవుచుండగా జపానువారు అడ్డపడి ఊసంగున్నద అని బ్రిటిషు ప్రభుత్వమునకు లమ ఆక్షేపణను చెప్పినారు చైనాలోనుండి బ్రిటిషుసేనలు లేచిపోవలెనను ఒకఆందోళన చైనాలోని అంతర్జాతీయ ప్రదేశములలోను ఫ్రెంచిప్రదేశములలోను ఎక్కువగుచున్నది తుదకు "హాంగ్‌కాంగ్" అను ఓడలోనుండు సామానును తీసికొని అక్కడ వదలివేసినారు

బాల్టిక్, బాల్కన్ ప్రాంతాలు

ఇటీవల కొద్దిరోజులనుండి వార్తల ధోరణి చూడగా సరిగా జర్మనీ బ్రిటనుపై యుద్ధమునకు దాడివెడలవలసిన సమయములో బాల్టికు బాల్కను ప్రాంతములవిషయములో రష్యాకోరికలతో కొద్దిసంఘర్షణను జర్మనీ ఎదుర్కొనవలసివచ్చినటు కనపడుచున్నది బాల్టికుప్రాంతముఅంతయు రష్యావశమే అప్రాంతములోని లట్వియా లిథుయేనియా ఎస్టోనియాలతో జర్మనీకిగల టెలిగ్రాఫు టెలిఫోను సంబంధములు జూలై ౧౦వ తేది ఆపబడినట్లు ఒకవార్తవచ్చినది దీనికి కారణమేమో తెలియదు అదెట్లున్నను రష్యా బాల్టికు ప్రాంతముతో ఆగక రుమేనియాలో బెసరేబియా బుకోవినాలనుకోరి తీసికొన్నది ఇపుడు రష్యానౌకలు అంతటితోనాగక రష్యావారి నల్లసముద్రపుఓడలు బల్గేరియావారి రేవు అగు వార్నావద్దతిరుగుచున్నట్లును బల్గేరియాకు రుమేనియానుండి కావలసిన డోబ్రుడ్జాను ఇచ్చివేయవలసినదని రష్యావారు రుమేనియాకు సందేశము నంపనున్నట్లును ఒకవార్తవచ్చినది బల్గేరియాకొరకై రష్యా తాపత్రయపడుటయేమి? ఇది చూడగా రష్యాఇంకను బాల్కను ప్రాంతములోకూడ తనప్రాబల్యమును స్థాపించుకొనదలచినట్లుతోచును రష్యాప్రాబల్యము ఈప్రాంతములో వృద్ధియగుట ఇటలీకి ఇష్టముకాదు అందువలన జర్మనీ ఈ రష్యను విస్తరమటకై ఎంతశ్రమయైనను పడవలెను ఆ మధ్యనే రష్యాదృష్టిని పశ్చిమ బాల్కను ప్రాంతమునుండి తూర్పువైపునకు మరలించుటకో యనునటు జర్మనీ ప్రకటించిన ఒకశ్వేతపత్రములో రష్యావారి బాకూ చమురు ప్రాంతాలపై మిత్రమండలివారు చర్యగైకొనుచో తుర్కీవారు తామేదియు ఎరుగనటు ఊరకుండెదరని చెప్పబడినది అనగా ఈవిధముగా రష్యాకు తుర్కీపై ఆగ్రహము కలిగించి తుర్కీతో పోరాటమునకు దిగునటు చేయవలెనని జర్మనీ ఉద్దేశ్యమైయుండును అట్లుచేసినచో రష్యా పశ్చిమబాల్కను ప్రాంతము జోలికి రాకుండును

జర్మను శ్వేతపత్రములో బ్రిటనుపై చేయబడిన ఆరోపణనుగూర్చి బ్రిటిషుప్రభుత్వ విదేశాంగ శాఖయొక్క అండర్ సెక్రెటరీయగు బట్లర్‌గారు జూలై ౧౧వ తేది బ్రిటిషు పార్లమెంటుకామన్సుసభలో బ్రిటిషుప్రభుత్వవిధానము రష్యాతో సంబంధముగట్టిపరచుకొనుటయై యున్నదని తెల్పినారు జర్మనీకొరకై రష్యాసేనలతోగాని ఆర్థికసంపత్తితోగాని బ్రిటనుకు వ్యతిరేకమైన చర్యను దేనినిగాని అవలంబించకుండుటకై బ్రిటిషు ప్రభుత్వమువారు శ్రద్ధ గైకొనుచున్నారని బట్లరుగారు తెల్పిరి ఇంకొకసంగతి తమసైనిక సన్నాహములలోగూడ రష్యావల్ల భయమును దృష్టిలోనుంచుకొనియే పనిచేయుచున్నారనిరి కాకేససులో రష్యావారి చమురుగనులలోనుండి జర్మనీకి సహాయముపోకుండునట్లు చేయుటకై బ్రిటిషు ప్రభుత్వమువారు కాకేససులోని చమురుగనులనుండి తక్కువచమురును మాత్రమే ఉత్పత్తిచేయించుటకై పోరాడుచున్నారుగాని తుర్కీనిగాని ఈరానునుగాని ఈచమురుగనులపై చర్యలలోకి ఈడ్చుటలేదని బట్లరుగారు విశదపరచిరి

డార్డనెల్సుకై రష్యా ఆపేక్ష

తుర్కీతో రష్యావారిని సంఘర్షణలో దింపుటకు డార్డనెల్సు సమస్యకూడగలదు మాంట్రియో సంధియందు సంధిపత్రముచే తుర్కీకి డార్డనెల్సు జలసంధిద్వారా యుద్ధపుఓడలను పోనీయకుండుటకు అధికారమీయబడినది ఆసంధిని మార్చివేసి రష్యాఓడలను ఆ జలసంధిద్వారా పోనీయవలెనని రష్యా చిరకాలమునుండి కోరుచున్నది ఆకోరికవిషయమై యిపుడు రష్యా ఒత్తిడిచేయవచ్చునని భయముగానున్నది

తుర్కీప్రధానిఉపన్యాసము

జూలై ౧౨వ తేది మధ్యాహ్నము తుర్కీశాసనసభ సమావేశమయ్యెను డాక్టర్ సైదాంగారు ఉపన్యసించుచు జర్మనీవారు తుర్కీరష్యాలకు వైరము పెట్టవలెనని యత్నించుచున్నట్లుచెప్పి ఆయత్నమును తీవ్రముగ దూషించిరి తుర్కీప్రభుత్వమువారిపుడు తుర్కీయొక్క క్షేమమును తుర్కీక్షేమమునకు అనుగుణమైన రాజ్యాలతో

(౧౦వ పేజీ చూడుడు)

మౌలానా అబుల్‌కలాం ఆజాద్

(గతసంచిక తరువాయి)

ఆజాదు గారు శాస్త్రిపండితులు గాను, మంచిసాహిత్యవేత్త. ఉర్దుభాషపై వీరిపట్టు చాల బలకరమైనది. ఫార్సీ అరబ్బీభాషలు వీరికి మాతృభాషవంటివి. అరేబియాలో పుట్టిపెరిగి ఈజిప్టులో విద్యాభ్యాసము చేసినవారికి అరబ్బీ మాతృభాష కాక మరేమి? అట్టివారిచేతులలో ఉర్దు ఆడించి వట్లాడును. మౌలానా విపులముగ వ్రాసినారు. అనేక ఉద్గ్రంధములకు వారి కర్తృత్వపుభాగ్య మబ్బినది. ఇరువదిఅయిదు సంవత్సరములనుండి ఒకేతీరుగ వ్రాతలో చొరగియున్నారు.

పత్రికా నిర్వహణముకూడ కొన్నాళ్లు నడచెను. ౧౯౧౨లోనే సంపాదకవర్గమునచేరిరి. ఢిల్లీనుండి "అల్ హిలాల్" (చందమామ) అను వారపత్రికను మొదలిడిరి. అంతకుముందు ఉర్దూ భాషలో వార్తపత్రికలుండియున్నను అగస్త్రిప్రాతలుగ నుండినవి: అల్‌హిలాల్ హిందూస్థానపుపత్రికా గగనచంద్రము. తమోవిధ్వంసి. అదియొక చిత్ జ్యోతి. హిందీజనులలో ముఖ్యముగ ముస్లిములలో నిండియున్న చీకటిని తొలగించు దివ్యతేజస్సువలె అల్‌హిలాల్ మెరసినది. దానిభాష గంభీరము. ఆగాంభీర్యము శక్తియుక్తమైనది. వట్టిఅలంకారపు మోతకాదు. దానిభావము ఉద్దీపకము, సచేతనము. అభిప్రాయములలో నిర్భయము. నిస్సంకోచము. జనులకు ఇట్టి భావము భాష ఈనిర్భయమైన అభిప్రాయము క్రొత్తది. ప్రభుత్వమునకు ఈప్రచండశక్తిని సహించుట సాధ్యమా? ఆపత్రికను నులిమివేసిరి,

ఆజాదుగారు అంతసులభముగ గెలువదగినవ్యక్తి కాదు. వారు పత్రికావ్యవసాయము నారంభించినది. విలాసమునకుకాదు. వ్యాపారమునకూకాదు; స్వాతంత్ర్యసాధనమునకు. అరేబియా ఈజిప్టులో స్వతంత్ర వాతావరణమున పెరిగినజీవుడు. ఈజిప్టులో నున్నపుడు జగలూల్ పాషాగారి స్వాతంత్ర్య సంగ్రామము రుచినిగూడ చూచియుండిరి హిందూస్థానపు ముస్లిములు అజ్ఞానులై పరతంత్రులై యుండినది వీరిమనస్సులో క్షోభపెట్టెను. తమజనులను మేలుకొలిపి పరాధీనతయను పాశమును త్రెంపి పారవేయునట్లు ప్రేరేపించుటకు దృఢసంకల్పముచాల్చిరి. ఆసంకల్పమునకు కాంగ్రెసుకాని ఏఇతర ఆలజడికాని కారణముకాదు. అల్‌హిలాల్ ప్రారంభమైనపుడు కాంగ్రెసు ఇంకనూ బాలారిష్టపు కాంగ్రెసు. ఇంకనూ బాలారిష్టపుశిశువు, బెంగాల్ విభజనపు అలజడి బలమిగనుండెను. కాని అరబ్బీ ఫార్సీ పండితులైనవీరికి ఆఇంగ్లీషు అలజడి అర్థమగుటయెట్లు!

ఆజాదుగారితండ్రి సిపాయి తిరుగుబాటు కడపటి అంకపరంపరలో హిందుస్థానమును విడువవలసివచ్చెను. దేశచ్యుతిగలిగిన ఆ మొదటికోజులలో పుట్టినవాడు ఆజాదు. అతనియుత్సాహమును వాతమును గెలువసాధ్యమా?

కలకత్తానుండి "అల్ బలాగ్" అను మరియొక వారపత్రికను ప్రకటించిరి. ఈసారి ప్రభుత్వము క్రొత్త అస్త్రము నుపయోగించెను, బంగాల ప్రాంతమునుండి ఆజాదుగారిని బహిష్కరించెను. అంతకుముందే సంయుక్తప్రాంతము, బొంబాయి, పంజాబు మున్నగు ప్రాంతములు తమ ప్రాంతములకు రాకుండునట్లునిషేధించియుండినవి. పొరుగుదేశమైన బీహారునందు వీరియాశ్రమమునకు సాధ్యముండెను, విధిలేక ఆజాదుగారుబీహారునవచ్చిరి. అల్ బలాగ్ ఒకసంవత్సరమువరకైనను జీవింపలేకపోయెను:

హిందూస్థానపుముస్లిములలో ఈశతమానారంభమున నడచిన ఆలీఘుర్ ఉద్యమమును చూచినవారు మౌలానాగారి పత్రికావ్యవసాయపు విలువ నరయగలరు. ఆలీఘుర్ ఉద్యమమునమతనిష్ఠ స్వాతంత్ర్యవిరోధముల బీజము నాటబడెను. బ్రిటిషుల అంధానుకరణ—అధికారలాలసకు పుట్టినిల్లుగ నుండెను. అఉద్యమఫలమె ఈముస్లింలీగు. ఇప్పుడు దేశమున కానవచ్చు అసూయాద్వేషములు దానిప్రసాదము. ఉద్యమము బలముగనుండెను. విద్యావంతులందరూ దానికి శరణాగతులైయుండిరి. ఆలీఘుర్ హిందూస్థానీ ముస్లిముల మక్కా—అయ్యెను. ఈసంకుచితవృత్తియొక్క నిఘాతకోద్యమము మౌలానాగారివిశాలబుద్ధికి స్వాతంత్ర్య పిపాసకు సరిపడలేదు. బలముగయెదిరించిరి. తమప్రచండపాండిత్యపు బలముతో ధార్మిక రాజకీయపాదభూమియందొక సుడిగాలి లేపిరి. సంప్రదాయపు రూఢసిద్ధాంతములను హేతువాదములకు గురిచేసిరి. మూలసిద్ధాంతములపైపునకు జనులమనసులాగి పాచిని కత్తరించిరి. రాజకీయభూమియందు ముస్లిముల తాటస్థ్యవృత్తిని ఖండించి కాంగ్రెసుతో సహకరింపుడని చాటి చెప్పిరి. ముస్లిమునవాజాపు పాతపులులన్నియు వణికినవి.

జూపు మౌనపుత్రికస్త్రా? యనిశెలవిచ్చిరట. కృతి సంతానపుశిశ్రిక్క్యఅనందములను ఇంతకన్న అర్థవంతముగ వర్ణించగలనాటుండ నేరవు. సాహితికి కలాకృతికన్న పెద్దసంతానమా? తుకారాముని గ్రంథరాశిని నదిలోపారవేసినపుడు ఆ భక్తునికి కలిగినబాధ నెరుగమా? మౌలానాగారికిని అట్టి దారుణమైనఅనుభవముకలిగెను. రాంచీనుండి వారు తిరిగిన వెనుకతమహస్తప్రతులనుచూచి నేలకొరిగిపోయిరి. వారిముఖ్యమైనవ్రాతలు ఛిద్రమైగ్రంధసాతమైయుండెను. వారులేనప్పుడు పోలీసులు వారియింటినిశోధించిరి. హస్తప్రతులను చదివిచూచి. అక్కడక్కడపుటలుచింపి. కొన్నిపుటలనుపీకివేసి తిరుపతి క్షౌరము గావించిరి. అనేకసంవత్సరముల అవిచ్ఛిన్నపరిశ్రమఫలము, ఆనొప్పిఅనుభవించినవారికే తెలియును—"విద్వానేవ విజానాతి విద్వజ్జనపరిశ్రమం" అయినను ఆజాదుగారు ధైర్యమునువిడువలేదు. ఆ మహాప్రాణమునకిది యొకలెక్కయా? అమ్భుతమైన జ్ఞాపకశక్తి వారిది? లుప్తమైనభాగములను జ్ఞాపకముతో పునరుద్ధరించిరి.

ఆజాదుగారు రాంచీదిగ్బంధనమునుండి బయటబడునప్పటికి గాంధీగారి సత్యాగ్రహోద్యమ మారంభమైయుండెను. బయటవచ్చినవెంటనే దాని లోదుమికిరి. దేశబంధు దాస్ మున్నగువారలతోగూడ మరలచెరసాలజూడవలసి వచ్చెను. నాటినుండి నేటివరకు ఆజాదుగారు కాంగ్రెసుకు ఒకమూలస్తంభము, ఈఇరువదిసంవత్సరముల చరిత్రలో ఆజాదుగారివలె అవిచ్ఛిన్నముగ కాంగ్రెసునంటుకొనిజరుగుచున్నవారు చాల తక్కువ. మతాభిమానపురాజకీయ తరంగములు పైపైనవచ్చినవి, వచ్చుచునేయున్నవి మౌలానాగారుమాత్రము సముద్రములోని కొండవలె నిశ్చలముగనున్నారు. ఈవిషపుగాలి వీచుటకు ముందుముస్లింలీగుకు అభ్యర్థులుగనుండిరి. ఖిలాఫత్ సమితికికూడ నేత్రమైయుండిరి. ౧౯౨౧

ఏ. వి. దేశికాచార్యగారు, యం. డి. ఆనర్సు

ఇదంతయుజరిగినపుడు యూరపులో ౧౯౧౪ మహాయుద్ధముప్రారంభమయ్యెను ఇస్లామిక్ క్షేత్రములకై కొంతసందడియయ్యెను. దాని ఫలముగ హిందూముస్లిములలో అశాంతి పెరిగెను. హైందవసేనలో చీలికపుట్టులక్షణములగుపడెను. మౌలానామహమ్మదాలి, మౌలానాఆజాదులిద్దరు బంధనములకులోనైరి, బీహారుప్రాంతమున నెలకొని తమగ్రంధములనుప్రకటింపదలచిరి. ఆజాదుగారు ౧౯౧౬లో బెంగాలునుండి బహిష్కృతులైనపుడు వారికోరికయీడేరలేదు. బిహారుకువచ్చిన౧౮-౨౧ నెలలలోనె కారాగృహము జేరవలసివచ్చెను. నాలుగుసంవత్సరాలకాలము రాంచిలో కారాగారబద్ధులైయుండిరి.

ఆజాదుగారిగ్రంథరాశిలో శ్రేష్ఠమైనది వారి "ఆత్మచరిత్ర" ఖొరానుభాషాంతరము—భాష్యము. వారిభాష్యము ఇస్లామిక్ప్రపంచమున మంచియాదరముపొందెను. వారితార్కికశక్తి ఆగాధపాండిత్యములక్కడ తేటపడుచున్నవి. "ఆత్మచరిత్ర"లో వారిపెద్దలచరిత్రయేఎక్కువ. నారితండ్రి ఇస్లామధర్మమున పేరుపొందినపండితులు. మక్కా—మదీనాలో వీరియిల్లు గురుకులప్రాయము ఆత్మచరిత్ర ఇతివృత్తములోనూ శైలిలోనూ క్రొత్తది. ఈముప్పదిసంవత్సరముల ఉర్దురచనలలో ఆజాదుగారి శైలిప్రభావము స్పష్టముగ కానవగును. ఆశైలికి మచ్చు "ఆత్మచరిత్ర".

వైయాకరణిభట్టరాచార్యులభార్య సంతానాపేక్షజూపినపుడు "శబ్దేందుశేఖరఃపుత్రో మంలో అన్నిటినివదలి కాంగ్రెసునుమాత్రమే అవలంబించిరి. ౧౯౩౦ సత్యాగ్రహమునడచినపుడు ఆజాదుగారే కాంగ్రెసుపెద్దలు. గాంధీగారి సూచనమేరకు కాంగ్రెసులో అఖిలభారతకాంగ్రెసుసమితి ఏర్పడిననాటినుండి దానిముఖ్యసదస్యులుగనున్నారు.

గాంధిగారు హిందూస్థానపు రాజకీయమున ప్రవేశించిననాటినుండియూ హిందూ—ముస్లిము ఐక్యవిషయము కాంగ్రెసు కార్యక్రమములో నొకటిగానున్నది. ఆ ఐక్యములేకున్న స్వరాజ్యమువట్టిఎండమావు అని పలుమారు చెప్పియున్నారు. ఇదిగాంధీగారికి కేవల సిద్ధాంత మాత్రముకాదు; ఇందులోవారికి దృఢవిశ్వాసము. హకీంఅజ్మల్ ఖాన్, డా. అన్సారీ మౌలానా అజాద్ గార్లతోటి వీరిస్నేహమే దీనికిసాక్షి. మొదటియిద్దరు గతించిన తరువాత అజాద్‌గారేకాంగ్రెసుకు ముస్లింసచివులు. వారిసలహాకు వెలయెక్కువ. గాంధీగారు ప్రతిచిన్న విషయమునను ఆజాదుగారిని సంప్రతింతురు. హిందూముస్లింసమాధానపుమాటలు అజాదుగారులేనిదే ఎప్పుడూ జరుగలేదు. కాంగ్రెసులోనేమి, సంస్థానములలోనూ ఈప్రశ్నవచ్చినప్పుడు అదిఆజాదుగారి శాఖకు Port folio-చెందినది. హైదరాబాదులో హిందూ ముస్లిము సంధానము జరిగినది. కొన్నాళ్లక్రిందట దాని నెట్లునడపింపవలయునని అక్కడి హిందువులు గాంధిగారినడిగిరి. గాంధీజీ మౌలానాగారికి దానినప్పగించిరి. మౌలానాగారు దానిలో ప్రవేశించి సలహాలిచ్చిరి. ఇంకనూ ఆప్రశ్న వారిచేతులలోనేయున్నది.

మౌలానా గాంధీజీని చూచినది ౧౯౨౦లో. మహమ్మదాలిగారి బంధనము తరువాత సకల ప్రాంతనాయకులను గాంధీగారొక పరిషత్తుగ బొంబాయికి పిలిపించిరి. అప్పుడు బెంగాల్‌నుండి ఆజాదుగారు వచ్చియుండిరి. నాటినుండి నేటివరకు గాంధీజీకి వారు ప్రాణస్నేహితులు, తగిన అనుయాయి,

అహింసయే పరమధర్మమని గాంధీజీ నమ్మినట్లు నమ్ముటకు అందరికీ సాధ్యముకానిది. సరిహద్దుప్రాంతపు గాంధీగారట్లు నమ్మవచ్చును. ఆజాదుగారు అహింస ఏకైకధర్మమని నమ్మియుండరు. కాని హింసమాత్రము మార్గము కాదని నమ్మియున్నారు. హింసకును సభ్యతకును అమడదూరమని వారెరుగుదురు. ప్రపంచము అల్లాది. ఎవరిసొత్తునూకాదు ఇదొకసంగమము ఇక్కడ అహంకారముచెల్లదు. హింసనీచము, అనినొక్కి చెప్పియున్నారు, ఇస్లాము ధర్మమున అహింసకుగల స్థానమును చర్చింపుచూ వారిచ్చిన లేఖనము అహింసాసాహిత్యమున చిరస్థాయిగ నిలువగలది.

ఆజాదుగారు మనసిచ్చిమాటలాడుటతక్కువ లోలోననే ఆడుచుకొనుటకు ప్రయత్నింతురు. ఎప్పుడును వెనుకకూర్చొని కరతాళధ్వని చేయుటలోనో విమర్శించుకొనుటలోనో వారియాశ. ముందువచ్చినిలుచుటకువారికొగ్గదు. మిగత కాంగ్రెసు నాయకులందరూ ఏదోఒక తీర్మాన విషయమున మాటలాడుదురు. ఆజాదుగారుమాత్రము సదావేదికపైననేయుందురు కాని ఒకసారియైనను ఉపన్యసించరు. సంధానముకొరకు నూత్రచాలనముకొరకు నాలుగు ప్రాంతములందునూ సంచరింతురు. నాడుపంజాబు కలహము శాంతించినది అందువాయువ్య ప్రాంతమున కాంగ్రెసు మంత్రిమండలమును చిట్లిపోవుసందర్భము కలిగెను, దానిని కాపాడిరి ఢిల్లీలో ఇరుతండములగనుండినది ఏకమయ్యెను ఇట్లు మౌలానాగారి చెవాటములవిషయమై వార్తలప్పుడప్పుడు వచ్చుచునేయున్నవి, కాని భాషణము జరిపిన వార్త వచ్చుటలేదు. మౌలానా భాషణప్రియులుకారు. భాషణమునకెప్పుడైనను ఒప్పుకొన్నచోనది బలవంతమాఘుస్నానము. వారికి వాగ్మిత్వము లేదని కాదు. మాటలాడుటకు నిలచినచో రాతిబొమ్మలను నాట్యమాడించు ధాటివారిది. కంచుకంఠము. ధ్వనిలో ఘుర్జనాగాంభీర్యము వృషభారావములోని మొరటుదనములేదు, వారి వాణి కాహళపుకూతకాదు. ఘంటానాదము.

సల్లాపగోష్ఠిలో మౌలానాగారు చాలసరసముగ మాటలాడుదురు. వినోదప్రియులు వాధ్వా అతిథిభవనమున ఎడమవైపునన్న పెద్దగది వీరివిడిది. అక్కడ నేలను పరచిన మెత్త "ఫర్ష్"లపై తలగడనానుకొని మౌలానాగారు మాటమంతి జరుపుచుండుటను చూచిన, మొగలాయివైభవము కన్నులకు కట్టినట్లుండును. మాటలలో మృదుత్వము అనర్ఘమైన ఔదార్యము, అగాంభీర్యమున నవ్వుతక్కువ, నవ్విన ఆ మందహాసమున రాజకీవి వ్యక్తమగును.

ఆజాదుగారు సుందరవిగ్రహమె, కాని. అందు యమనియమపు నిష్ఠురతయున్నది. ముఖమున దృఢసంకల్పపు ముఖముద్ర, వారి మొనయైనగడ్డమునకు తగినదైన దాడీ అగరుడముక్కు పురిమీసము, సంకల్పమునకు సాహసము తోడైనట్లున్నది. వారికన్నులు దీపమువలె ప్రకాశించుటేకాక వానిలో అధికార గాంభీర్యము లుట్టిపడుచుండును: ఈ ప్రపంచమే విరోధించనీ, నాత్రోవను నేను విడువలేను. అను ఆత్మవిశ్వాసము ఆముఖమున సుస్పష్టము. కాని నేపట్టిన కుందేటికి మూడేకాళ్ళు అనెడి చలము లేదు. చిన్నవారు శ్రేబాయపువారిచ్చినసలహాలు సూచనలను ఈ అమోఘమూర్తి సంతోషముతో స్వీకరించుటయూ కలదు, మౌలానాగారు "శాపాదపి శరాదపి"యను మార్గమునరాతికంటెకఠినులు "సకృదేవప్రపన్నాయ" అనువ్రతమున వెన్నకంటె మెత్తనివారు. ఈ సామరస్యమె వారివ్యక్తిత్వపు బునాది అదియెవారి జీవనాలయపు గోపురము

కరోడుగిరి కచ్చేరీలోయుద్ధనిధి

కరోడిగిరి కచ్చేరీలో హరికేశా ఫండుకు గాను సభ చేయబడెను. తారాపోర్ గారు అనుమంకపు అధికారి మాట్లాడెను. నాజీదౌర్జన్యాలనుగురించి శ్రోతలకు తలకెక్కునట్లుగా అందముగా ఉపన్యసించిరి. అదేక్షణమే ౨౦౦౦ రూపాయీల చందా వసూలయ్యెను

పాల్వంచ సంస్థానము

౭౨ గ్రామాలను మింగివేసియుండిందట

పాల్వంచ సంస్థానమువారు పూర్వములో ఖాల్సాలోచేరిన ౭౨ గ్రామాలను తమసంస్థానములోరహస్యంగా కలుపుకొని నేటివరకు అన్యాయంగా అనుభవించుచూ ఉన్నారని వరంగల్ వారైన "షేఖ్ అహమ్మద్ సాహేబువరంగలీ" అనువారు మొఖ్బరీ చేసియుండెను, ఇది సుమారు ఏడెనిమిదిఏండ్లక్రిందటిమాట, అందుపై ౧౩౪౭ ఫసలీలో పాల్వంచవారు తమ మల్లూరు మంగిపేట పట్టీలో ౭౨ గ్రామములను కలుపుకొన్నారా లేదాఅని విచారించుటకు జిల్లా తాలూక్దారు అజ్ఞయిచ్చిరి. తాలూక్దారు మొఖ్బర్ కు అనుకూలముగా రిపోర్టుచేసెను. అవతలవారు కేదారీకి మిసల్ కట్టమారెను, తర్వాతమాల్గుజారీవారికివ్రాసిరి. రాజాగారి విరాసతువిచారణజరుగుచున్నది! దానితోగూడా యీ మొఖ్బరీకూడా విచారింపబడును అని వ్రాసిరి. (ఈ పద్ధతివలన మొరపెట్టుకున్నవానికి రుజువుచేయుటలో కష్టమగుచున్నదని నానావిధాల ఆక్షేపణలు చేసినాడని తెలియుచున్నది)

(ఆ—న్యూ)

గుడిలోకెట్లు పోవలెను?

(స్వ. వి.)

సదాశివపేట, జులై ౯

ఈగ్రామంలో నందికంది గవునిలోపలి కొండిగవునిలో మైసమ్మగుడి మెట్లు గతసంవత్సరము కూలిపోయియుండెను. ఈసంవత్సరము అమ్మవారిపూజాదివసం సమీపించినందున పైకి ఎక్కుటకు మెట్లుకట్టవలెనని రాళ్లుకుప్పవేయగా సర్కారీ అధికారవర్గమువారువచ్చి మెట్లుకట్టుట ఆపివేసిరి. అయ్యా ఇదికొత్తకట్టుకము కాదు. పోయినమెట్లు మళ్ళీకట్టుకుంటామని ప్రజలు దీనముగా ప్రాధేయపడిరి. అధికారులుపలుకకపోయిరి— అయ్యా, అట్లయిన మేము గుడిలోకెట్లుపోవలెను! పూజఎట్లుచేసుకోవలెను. మీరెచిత్తగించి అనుగ్రహించండి. అనివేడుకొన్నను సనేమిరా అని వచ్చినఅధికారులుపట్టినపట్టువదలకపోయిరి. ఇక ఈయేడు దేవిపూజలెట్లుచేసుకోనవలెనాఅని గ్రామజనులు, స్త్రీలును, వృద్ధులును, బాలురును చేతులుపిసుకుకొనుచూ కూర్చున్నారు,

చదివినవానికంటే చాకలివాడుమేలు

(స్వ. వి.)

గోనెపల్లి, షహరేవరు ౧

గోనెపల్లి జాగీరుతా॥ సిద్దిపేటలో శివాలయముకలదు, సుమారు ౧౫ సంవత్సరములనుంచి మేడ్చిపల్లె యెల్లుగాడు (ఎల్లయ్య) అను రజకుడు ఆలయము చుట్టుపట్ల పూలచెట్లుపెట్టి వృద్ధిచేస్తూఉన్నాడు. ఇతనికి కొద్దిగ తెలుగువచ్చును. భజనగూడా చేస్తాడు. ఇతనికి ఇద్దరుకుమారులుగలరు. వీరు ఇక్కడిబడిలో విద్యాభ్యాసము చేయుచున్నారు, దీనినిబట్టి ఈగ్రామము యజమానులైన, రఘుపతిరెడ్డి అనులక్షాధికారి, రజకునిఈదేవసేవను, అతనికొడుకులవిద్యను చూచి సహింపలేక చాకలివారలకు భజన, విద్య. అవసరములేదని యెల్లయ్యను దెబ్బలుకొట్టి దేవాలయములోని పూలచెట్లను పీకివేయించి అతని కుమారులను బడినుండి వెడలకొట్టినారు. జాగీర్దారు గారు గతించినారు. దొరసాని గారు ఉన్నారు. ఇంకను ఈరజకున్ని అష్టకష్టాలు పెట్టుచున్నారు. చాకలివారలకు భజన. విద్య, కూడదని ఏశాసనములోఉన్నదో తెలియదు, నేటి కాలము హరిజనులే ఉద్ధరింపబడుచున్నారు; ఈ రజకులు వారికన్న తక్కువ కారని నమ్మకము.

సనాతనధర్మప్రచారము

అమాయకరైతు సంతకములు

(ఓ. వి.)

యిస్మాల్ కానిపేట (జాగీరు)అమర్దాదు—౯

ఈగ్రామముసాలార్జంగుబహద్దర్ గారి జాగీరులో చేరినట్టిది స్థానిక నివాసులగు బ్ర. శ్రీ. కమలంపేట రాఘవశర్మగారు ఈగ్రామముకు మరియు చుట్టుపట్లనుండు కొన్ని పల్లెటూళ్లకు గ్రామపురోహితులు, వారు కొన్నిదినాలనుండి ముచ్చట మరియు వీరిపౌరోహిత్యముక్రింద నున్న గ్రామాలలో యిప్పుడు ప్రభుత్వశాసనసభయందున్న బాల్యవివాహ నిషేధచట్టమునకు విరుద్ధముగప్రచారముచేయుచున్నారు. నిరక్షర కుక్షులగు అమాయకరైతులచేతను మరియు స్త్రీలనుండి "సనాతనధర్మ మహాసభ హైద్రాబాదు దక్కన్"అనుసంస్థ వారిచేపంపబడిన అచ్చుమహజరునామాలపై సంతకముల గైకొనుచున్నారు. వీరిలో వందకుపదిమందిఅయిన చట్టస్వరూపమెట్టిదో యెరిగినవారులేరు.

హిందూమహాసభ

తేదీలుమారవు

"కొన్ని పత్రికలుహిందూకాన్ఫరెన్సుయొక్క తారీకులు మార్చబడినవని ప్రకటించియున్నవి. అది శుద్ధతప్పు. మాకు ప్రభుత్వమునుండియేకాని కొత్వాలుగారినుండికాని ఏఅజ్ఞలురాలేదు.

హిందూకాన్ఫరెన్సు పూర్వము నియమించిన తేదీలయందే జరుపబడును.

హరితకఫండు

హైదరాబాదు (దక్కన్) షహరేవరు ౪

౪ వ షహరేవరు నాడు వివ్యాశాఖచ్చేరీ విద్యాశాఖనాజింగారి అధ్యక్షతలో శాఖాధికారులయొక్కయు మాస్టారులయొక్కయు సభజరిగెను. యుద్ధానికి ప్రతివాడును సహాయముచేయవలెనని నాజింగారు ఉపన్యసించిరి. అమర్దాదునెల జీతములలోనుండి ప్రతివాడు తనజీతాన్నిబట్టి శక్తినిబట్టి చందాలియ్యవలెననికోరిరి. అందరును ఆజ్ఞప్రకారం ఇచ్చుట ఒప్పుకొనిరి.

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర ఆషాఢ శు॥ ౧౧

సోమవారము

అహింసా యుద్ధము

అహింస — యుద్ధము. ఒకటి తూర్పు. ఒకటి పడమర. రెండును ఏనాడును కలువవు. ఒకటి దివ్యము. ఇంకొకటి రాక్షసము. ఒకటి ప్రేమమయము. ఇంకొకటి క్రోధమయము. ఒకటి వెలుగు. ఇంకొకటి చీకటి. ఒకటి సాత్వికము. ఇంకొకటి తామసము. ప్రాచీనార్యుల ప్రార్థనలలో ముఖ్యమైన ప్రార్థన:—

అసతో మాసద్గమయ
తమసోమాజ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ

ఇది యించుమించు అహింసకును హింసకును కల భేదమును వ్యక్తపరచుచున్నది.

ప్రపంచములో నేటివరకును రెండుముఖ్య సిద్ధాంతములు బోధింపబడుచు వచ్చుచున్నవి. ఒకటి బలవంతులకే బ్రదుకుటకు అధికారము కలదను తత్త్వము. "వీరభోజ్యా వసుంధరా" అని మన పెద్దలు చెప్పియుండిరి. డార్విన్ అను శాస్త్రవేత్త "ప్రాణుల మూలతత్వము" అను ఉద్గ్రంథమును వ్రాసి తుదకు తేల్చినదేమంటే బలహీనులను బలవంతులు కబళించి వేయుదురు. తుదిలో బలవంతులే మిగిలిపోదురు. దీనినే ఇంగ్లీషులో "Survival of the fittest" (అతి సమర్థులే మిగిలిపోదురు)అని పేర్కొన్నారు. మనము ఏదేశ చరిత్రనైనా చదివిచూచినచో యుద్ధములందు ఎక్కువ క్రౌర్యము చూపి ఎక్కువ సామర్థ్యమును, చాకచక్యమును చూపినవారే విజయమందుచు బలహీనులను, ఉపాయము లేనివారిని, సాత్వికులను ధ్వంసముచేసి లేక ఓడించి వారిదేశాలను ఆక్రమించుకొని రాజ్యము చేయుచువచ్చిరి. దానివలన చాలదుష్ట పరిణామము కలుగుచువచ్చెను. సాత్వికుల సంస్కృతి తూడ్చివేయ బడుచు వచ్చెను. వారి కళలు ధ్వంసముచేయబడెను. వారి భాషలు నాశనముచేయబడెను. వారిపై విజేతల సంస్కృతి బలవంతముగా మోపబడెను. వారు వీరికి వారుగా చేయబడిరి. వారిలో నైచ్యత ఆపాదింపబడుచూ వచ్చెను. వారు హీనముగా చూడబడిరి. ఈ యంశాలకు ఉదాహరణములు చూపించవలసిన పనియేలేదు. గ్రీసు, రోము, ఆఫ్రికా, ఏషియా, ఆస్ట్రేలియావంటి దేశాలలోను ఖండాలలోను జరిగిన చరిత్రను చదివినచో వెల్లడికాగలదు.

ఇట్టి చారిత్రకముల సన్నివేశములతో మహాత్మా గాంధీగారి అహింసాబోధను గమనించి మాతము. వారు శాంతిసమయములో ప్రభుత్వములోని అన్యాయములపై శాంతి సమరమును అహింసతో చేయుచూనటలో చాల అర్థవంతమైన విషయములుకలవు. కాని యిప్పుడు జరుగుచున్న హిట్లరు యుద్ధములో వారిఅహింసకేమైన తావు కలదా? అసలు రెండు భిన్నదేశముల మధ్య జరుగుయుద్ధాలలో అహింసకు తావుకలదా?అనునదే సందేహాస్పదము.

ప్రాచీనములో అహింసను వెర్రిగా ఆమోదించిన భారతీయులుచెడిపోయినట్లు చరిత్రవలన కనబడుచున్నది. మనదేశములో అహింసను పరిణామానికి తీసికొనిపోయినవారు బౌద్ధులు. వారికన్న వెర్రిగాఆచరించినవారు జైనులు. జైనుల అహింస కొన్నికొన్ని సమయాలలో ఆత్మహింసగా పరిణమించెను. చీలు చచ్చునోయేమోఅని వెంట్రుకలు గొరుగక వాటిని పెరికి వేసికొనుట,నల్లుల,పాముల, తేళ్ళ చంపకుండుట, రాత్రి భుజించక పోవుట, బట్టలనుపూర్తిగాత్యజించి దిగంబరులై తిరుగుట, ఇట్టివెన్నియో జైనులు అహింసా సిద్ధాంతము పేరట చేసిరి. ముసల్మానుల దండయాత్రలు వచ్చినపుడు బౌద్ధ జైనమతాలు విపరీతముగా వ్యాపించిన సింధు, పంజాబు, సరిహద్దు రాష్ట్రము అను నీ ప్రాంతాలలోనివారు తాకుడుమాత్రముతోనే కూలిపోయిరి. మొట్టమొదటిమారు సింధుపై మహమ్మదీయుల దండయాత్ర మహమ్మద్ బిన్ ఖాసిం నాయకత్వమున జరిగెను. బజహారా అను రాజు స్వీయార్థాను తనకొటను రక్షించుకొనుటకై యుద్ధమునకు సిద్ధపడెను. అప్పుడచ్చటిజైనులు వారికిట్లుచెప్పిరి. "మాయుతము అహింసా మతము. యుద్ధముచేయుట, చంపుట, మామతములో మహాపాతకములు. ఏవిధమైన రక్తపాతముకూడ చేయగూడదని మా మతము శాసించినది. ఎవరైతే రక్షకులని మొరపెట్టుకొందురో వారినందరిని రక్షించవలెనని ఖాసీముకు ఫర్మానాయిచ్చినారని తెలిసినది. కావున యుద్ధముకూడదు" అని శ్రీముఖము పంపిరి. ఖాసీం సునాయాసముగా సింధును ఆక్రమించుకొనెను. పైగా జైనులతో మొదలుపెట్టి ఎదుటపడినవారిని నరికివేసెను. (చూడుడు- అట్లేకర్ వ్రాసిన రాష్ట్రకూటులు అను ఆంగ్లగ్రంధము).

ఈవెర్రి భారతదేశములోనే పాదుకొనియున్నది. బౌద్ధమతము చీనా జపానుదేశాలలో వ్యాపించెను. చీనావారు మనవలెనే నిస్తేజులైనను జపానువారు మహాక్రూరులని ప్రఖ్యాతిగాంచినారు. పాశ్చాత్యదేశాలలోను హూణులు, గాలులు, మున్నగుజాతులు యూరోపుఖండములో వ్యాపించుకొన్ననాడు రోము సామ్రాజ్యమే ఛిన్నభిన్నమయ్యెను. జగదేకవీరులైన సీజర్, అలెగ్జాండర్, నెపోలియన్ యుద్ధములలో [illegible] లేదు. అట్టిలా, చంగీజ్ ఖాన్, నాదిర్ షా, హైపూన్లంగ్, దయారు కరుణాను [illegible] లేదు. అట్టివారు ఏమనుట అహింస అణుమాత్రముకూడ [illegible]చేయలేదు.

ఇప్పుడు బ్రిటిషువారికి గాంధీగారు అహింసబోధచేయుట సింహానికి గోంగూరతిను పద్ధతిని నేర్పించినట్లుండును. క్రీస్తు శకారంభమునుండియే క్రీస్తుగారు కొండమీది కూజంతాలను (Sermon on the mount) మరచిపోయిన పాశ్చాత్యజాతులకెవ్వరికిని గాంధీగారి అహింసాతత్వము ఒంట పట్టదు. నెత్తికెక్కదు. ఎవరికి బోధపడినాగాని హిట్లరుకుమాత్రము ఏమిన్నీ అర్థముకాదనుట నిర్వివాదము. కావున గాంధీగారి మాటప్రకారము ఇంగ్లీషువారాచరించితే రేపే వారు సర్వనాశనమగుదురు.

అహింసాప్రయోగము ఉత్కృష్ట సంస్కృతికలవారికే చెల్లును, ఎవ్వరిపై దానిని ప్రయోగింపవలెనో అట్టివారును కొద్దిగనో గొప్పగనో సాత్వికసంస్కృతికి వారసులై యుండవలెను. టాంకులు, బాంబులు, విషవాయువులు, టార్పెడోలు, బాంబర్లు, మెషన్‌తుపాకులు, నానావిధములు రహస్యమారణ యంత్రాలు కనిపెట్టి యుద్ధమునే యుత్తమకళగా, పరమారాధ్యదైవముగా, నాగరికతాచిహ్నముగా, సిద్ధముచేసిన పాశ్చాత్యులకా అహింసాసిద్ధాంతబోధ. యుద్ధములో అబద్ధమును ఒక లలితకళగా (Fine art) చేయబడినదని గాంధీగారే అన్నారు. అహింస సత్యముయొక్క అపరరూపమనియు గాంధీగారే పలుమారు అన్నారు. కావున అబద్ధాలకును అహింసకును ఎన్నటికిని జతకుదురదు.

భారతీయులకే ఈఅహింసాపాఠము పట్టుపడలేదు. ప్రపంచములో దీనిని ఏదో కొంతవరకైనను ఆచరించువారున్నారంటే వారు భారతీయులలోనే దొరకవలెను. కాని గాంధీగారిఅహింస ఒకచారిత్రిక సిద్ధాంతముగా నిలిచిపోగలదు. అది ప్రపంచములో జన[illegible]ముచే నాచరించబడుననుట [illegible] గోచరముకాదు.

మాఫుచేయబడిన బంచరాయి వసూలు

తాలూకా కల్వకుర్తి జిల్లా మహబూబునగరంలో సన్ ౧౩౪౮ఫసలీ బాబతుఫీసు బన్‌చరాయి జంగ్లాతు మహవోజా మహమూరాకు సంబంధించినది. కరువు, దేశపరిస్థితి రైతుయొక్క దైన్యము మొదలగువాటినిబట్టి మహక్కామానూబేదారీ, వ నిజామతుజంగ్లాతు మహక్కామాల నుండి మాఫుచేయబడియుండెను గ్రామాదులలో మునాది చేయించబడి వసూల్ చేయకుండా రైతులిట్టిలాభమును పొందవలయునని తెలియపర్చబడియుండెను. దానికిప్రభుత్వమువారి అమూల్యమగు దయయే కారణమని నమ్మియున్నాము. కాని ఇప్పుడు అట్టి మాఫుచేయబడిన ఫీసు బన్‌చరాయి సన్ ౧౩౪౮ఫసాలు బాకీ పునఃవసూలు చేయుటకు జంగ్లాతుశాఖవారు ఉత్తరువొసంగినారని చపుకీదారు రైతులగు మాపై తకాజా సఖ్తీచేయుచు వసూలుచేయుచున్నారు. దేశకాల ప్రజాపశువులయొక్క స్థితినిబట్టి ఇదియెంతయు ఆవేదనగానున్నది. జనులమంత ఘోషిల్లుచున్నాము. మా మొర ఎవరువినియెదరు, దయచేసి ఈ యుదంతమును తమపత్రికలో ప్రచురించుచు హుకూమతువారిని ఇట్టి మాఫుకాబడిన ర్ఞ సాల్ ఫీసు బన్‌చరాయిని వసూలుచేయకుండా ఉత్తరువొసంగుటకు ప్రార్థింప ప్రార్థితులు.

ఇట్లు యడవెల్లి చుక్కాపురంరైతులు
(నర్సింహ్ములు మొదలగువారు)

[మనికి- ఆంధ్రమహాసభ స్థాయిసంఘ కార్యదర్శిగారి సంతకముతో వారికార్యాలయమునుండి మాకీవార్తపంపబడినది. ఉన్నదున్నట్టుగా ప్రకటించినాము. గో. ప.]

సైన్యములో భర్తి

యువకులకు మంచి అవకాశము

హైదరాబాదు(దక్కన్) షహరేవరు౭ ప్రభుత్వప్రకటన శాఖవారిట్లు తెలుపుచున్నారు

ఏడాదికి రెండుమారులు కొంతమందిని హైద్రాబాదు సైన్యములోనికి రిజర్వు అధికారులుగా పనిచేయుటకు భర్తీచేయబడుటకై నిశ్చయింపబడినది. అభ్యర్థులు ౨౦నుండి ౨౫ఏండ్ల లోనివారుగాకుండవలెను. వారు మెట్రిక్‌వరకు చదివియుండినవారుగావలెను. పసందైన అభ్యర్థులకు ౬నెలలశిక్షణ యిత్తురు. తర్వాతవారిశిక్షణ తృప్తికరముగాఉంటే వారికి లెఫ్టినెంటు మున్నగుఅధికారాలిత్తురు, శిక్షణలో నుండుకాలములో విద్యార్థికి నెలకు ౫౦రూపాయిల జీతమిత్తురు. ౨౫౦రూపాయిలు డ్రెస్సుకిత్తురు. తర్వాత రెగులర్‌ఫోర్సులోని అధికారుల కిట్లోఇట్లే జీతాలిత్తురు. ఎంతకాలము వీరియుద్యోగ ముండునది. యుద్ధమైనతర్వాత ఒకవేళ [illegible] వీరికేర్పడుపోకర్యాలు. కాలేజీలలోగాని వారు ఇప్పుడు చేరితే వారిడిగ్రీలఏర్పాట్లు ఇట్టివిశ్వవిద్యాలయము కల్పను. ఇవన్నియు తెలుసుకొని చేరదలచువిద్యార్థులు [illegible] రెగులర్‌ఫోర్సు హెడ్ క్వార్టర్సు"లో ప్రొద్దున ౧౧నుండి౧ గంటలవరకు స్వయముగా వెళ్ళి తెలుసుకొనగలరు.

హిందూకాన్ఫరెన్సు స్వాగతసమితి నిర్ణయములు

(హైదరాబాదుదక్కన్). జూలై ౧౨ నేడు గోపాల్ రావు అడ్వకేటు గారి అధ్యక్షతన హిందూకాన్ఫరెన్సు స్వాగతసమితి యొక్క సభజరిగెను, సర్వసభ్యుల సమ్మతితో శ్రీయుత అంబాదాస్ రావు ఆడ్వకేటును కాన్ఫరెన్సు యొక్క అధ్యక్షులుగ ఎన్నుకొనెను స్థావమునకు వివేకవర్ధనీయొక్క మైదానమా రఘునాథబాగు వీలునుబట్టి తీసుకొనుటకు నిర్ణయించెను. కాన్ఫరెన్సు పూర్వము నిశ్చయించబడిన తేదీలకే జరుగును. సభాసమావేశము నిశ్చయింపబడిన తారీకుల యందు జరుగదని చేయబడుచున్న ప్రచారము సర్వథా అబద్ధము.

ఉపసమితుల ఎన్నికలు

మండపం ఏర్పాటునకు—శ్రీయుత చంద్రపాల్ గారు.
భోజనవ్యవస్థకు—మారుతిరావ్ జోషీ బి.ఎ ఎల్. ఎల్ బి. గారు,
,, డాక్టర్ దండవతి.
నివాసస్థాన ఏర్పాటునకు— గోపాల్‌రావు ముదూమ్కర్ బి.ఎ.ఎల్.ఎల్ బి.
స్వయంసేవకసమితికి—శ్రీయుత దత్తాత్రేయ జుక్కల్కర్.
ప్రకటనసౌకర్యమునకు—శ్రీ రావ్ జీశర్మ.
విచారణసమితికి—లక్ష్మణ్ నాయక్.
[illegible] గ్రహసమితికి— గోపాల్ రావు అడ్వకేట్.

ఉపసమితుల అధ్యక్షులు కార్యనిర్వహణార్థమై తమయొక్క మిత్రమండలమును ఏర్పాటు చేసికొనగలరు.

శాఖలన్నియు తీర్మానములను త్వరలో వై. డి. జోషీ గారికడకు పంపవలెను.

శుద్ధ ఖద్దరుధారుల సభ

(ఒ.వి.) హైదరాబాదు (దక్కన్), షహరేవరు ౨౨.

మహారాష్ట్ర చర్ఖాసంఘమువారు హైద్రాబాదురాజ్యములో ఖాదీఉత్పత్తికేంద్రము స్థాపించినప్పటినుండి స్టేటులోని వడికేవాండ్లకును నేతపనివాండ్లకును కావలసినంతలాభముకలిగినది. రాజ్యమందు ఖాదీనిధరించువారలకు రాజ్యమందు వడికి నేయబడిన ఖాదీనికొని బీదకూలిపనివాండ్లకు లాభము కలుగజేయుటకు మంచియవకాశము లభించినది. ఎంతయెక్కువ ఖాదీఅమ్మబడునో అంత యెక్కువలాభము బీదకూలివాండ్లకు కలుగును.

గాంధీజీవ రాష్ట్రీయసప్తాహము మొదలుకొని నేటివరకు హైద్రాబాదుపట్టణములోనేకాక రాజ్యమంతటను ఎన్నియోసప్తాహములు జరుపబడిన [illegible]ట్లీఖాదీని తీసుకతిరుగుటమువలన బీదవాండ్లయొక్కయు ధనికులయొక్కయు మనస్సులయందు ఖాదీయెడ ప్రేమఉదయించినది. రాజ్యమందంతటను ఖాదీప్రచారకార్యము వేగముగ ప్రబలుటకు ఖాదీప్రియుల సహాయమత్యావశ్యకమైయున్నది. కొఱకు గాంధీజీవ జులై శుక్రవారమునాడుసాయంకాలమునందీదిగువ నుదహరింపబడిన కార్యక్రమము సుల్తానుబజారు పెద్దగడియారము వద్ద వై.యం.సి.యస్ యందు జరుగును.

ఎల్లప్పుడును శుద్ధమైనఖాదీనిధరించుచు అట్లు చేయుచున్నామని ప్రమాణపత్రాలు వ్రాసియిచ్చువారియొక్క సభ సమావేశమగును. ఈ దిగువనుదహరింపబడిన కార్యములు జరుగును.

(౧) గతసంవత్సరపు కార్యవివరము(రిపోర్టు)
(౨) రాబోవుసంవత్సరమునకై కార్యకారిణీసభయొక్క యెన్నిక.
(3) ఖాదీకిసంబంధించిన ఇతరవిషయాలు

సనాతనుల ఆందోళన

జోగిపేట, షహరేవరు ౨

మాగ్రామమునకు సనాతనధర్మ మహాసభపక్షమున ప్రచారార్థము మొదట శ్రీ జమ్మలమడక మాధవరామశర్మగారు 3-౫-౧౯౪౦ తేది నగరమందలి లక్షాధికారుల లఖోటాఉత్తరములతో వెంచేసి గృహములలో గుసగుసలుపలికి ౬-౫-౧౯౫౦ తేదిరాత్రి వీధియందొకదుకాణాలో కొందరుగ్రామవాసులతో సమావేశమై బండబూతుల ఉపన్యాసముజరిపిరి. వెంటనే అచ్చటివారు శాస్త్రిగారిపై ప్రశ్నలవేయుసమాధానపరుపక నీతివాక్యధోరణిలో కొంతమాట్లాడిరి. కాని తుదకు వారిప్రచారమే వ్యర్థమయ్యెను. మరికొన్నిదినములకు బ్రి. అంబటిపూడి నరసింహశాస్త్రిగారువచ్చి మరొకదుకాణంలో ౩౪ కంటె మించని సంఖ్యతో సమావేశమై ఉపన్యసించిరికాని శాస్త్రిగారు ఆందనిపొందని ఉపన్యాసము అచ్చటివారికి నచ్చక పెద్దఅల్లరిజరిగి వెళ్లిపోయిరి. (కార్యవర్గము) అధికారవర్గమెన్నికలు జరిగిన దెవరికిని తెలియదు. బహుశ వారిసహాయమైవచ్చిన శంకరంపేట బ్ర. విఠల్ శాస్త్రిగారు పీడించి సంతకముల తీసుకొనవచ్చును. వీరిచ్చటనుండి పల్లెటూరువారిని ధనికుల యిండ్లలోనికి పిలిపించి సంతకముల తీసికొనివారు, (అచ్చటచ్చట పటేలుపట్వారీల సహాయముతో ప్రజల సంతకములతీసికొనినట్లు తెలియుచున్నది.) ౩౪ గురితో సమావేశమైన సభకు (౩౦౦) వ్రాసుకున్నారు.

ఇట్లే ఆందోలులోకూడ శ్రీరామదేవాలయములో సభ సమావేశమైనదానిలో ౨౦ మంది బ్రాహ్మణులు గుసగుసుపంచముతో సంఘముస్థాపించినదానికి ౨౦౦౦ వ్రాసుకున్నారు. ఈవార్తలు ఇదివరకే తెలిపేవాడనుకాని మాప్రాంతమందలి మిగతగ్రామములలో మరేమిజరుగునోయని ఆగినాను, ఈలాంటి సనాతనసభ లెంతవరకు సత్యమో.

ఇట్లు
పట్నూరు నారాయణ జోగిపేట

ప్రస్తుతము మాసభచేజరుపబడుచున్న హిందూకన్యావివాహ నిషేధ సనప్రతికూల ప్రచారమునకు సహాయముగ శ్రీసదాచార నిబంధినీ పరిషద్ధర్మనిధికి ఈక్రింది ధార్మికమహాదయులొసగ్చిన విరాళముపట్ల మేమెంతయు కృతజ్ఞులము. ఇట్టియుదారచరితుల ప్రోత్సాహమువలననే ఇక్కలికాలమందుగూడ ఇట్టి మహత్తర ధర్మసంస్థలు తమ లక్ష్యమును సాధింపగలుగుచున్నవి. సర్వేశ్వరుడిమ్మహనీయులందరికి ఆయురారోగ్యైశ్వర్యముల నభివృద్ధి నొందించుగాకయని ప్రార్థించుచున్నాము.

రావ్ సాహెబ్ శ్రీ బూర్గు మహాదేవ సేటు గారు రు ౫౧. శ్రీ కైలాస శరభయ్యసేటు గారు రు ౩౧ శ్రీబెజగం వీరన్న గారి రాజేశ్వర రావు సేటుగారు రు౧౧ శ్రీ కాచుగొండ రామచంద్రయ్యసేటు గారు రు ౫ం శ్రీ పెద్దిరాజలింగయ్య సేటు గారు రు ౧౦ లు.

ఇట్లు.
సనాతనధర్మ మహాసభ కార్యదర్శి
౧౨—౭—౧౯౪౦

వర్లభూతూర్కురులో ౧౭-౬-౧౯౪౦నాడు శ్రీ దాసరి గోపాల్ శేట్టుగారి యాధిపత్యమునను, దుబ్బపేట జాగీరులో ౧౭-౬-౧౯౪౦నాడు దుప్పల్లి గోపయ్య జాగీరుదారుగారి యధ్యక్షతను, చామనపల్లిలో ౧౯-౬-౧౯౪౦ నాడు శ్రీ జవ్వాది నారాయణగారి అధ్యక్షతను, వెల్దిలో ౨౨-౬-౪౦ నాడు సుందరగిరి రాఘవరావుగారి అధ్యక్షతను, పూనాలలో ౨౫-౬-౪౦ నాడు శ్రీపురం మాధవరావుగారి అధ్యక్షతను, నర్సాపురంలో ౩౦-౬-౪౦ నాడు శ్రీగోవురాజు రాంపశేటుగారి అధ్యక్షతను, రెయిలినేదులో ౩౦-౬-౪౦నాడు శ్రీ వెన్నంనేని నారాయణగారి అధ్యక్షతను, సుల్తానాబాదులో ౨-౭-౪౦నాడు యెరబాటి వెంకట బిందరావు అధ్యక్షతను. కూడిన సనాతనధర్మసభలలోని హైందవ స్త్రీపురుషులెల్లరును ను, ఘ. వ. నిజాంప్రభుత్వమువారిని "బాల్యవివాహ నిషేధశాసనమును తొలగించవలసినదిగ ప్రార్థించుచు ఏకగ్రీవముగ తీర్మానించిరి.

చక్రవర్తి జన్మదినోత్సవ బిరుదులు

సికింద్రాబాదు (దక్కన్) జులై ౧౩ సికింద్రాబాదు సేట్ గారగు మోహన్‌లాల్ గంగాబిషన్ గారికిరాయిసాహెబ్ బిరుదమును టి. పి. భాస్కరన్ శాస్త్రి (నిజాం నక్షత్రవేధి కాధిపతి) గారికి రావుసాహెబ్ బిరుదమును ప్రసాదింపబడినవి.

హైదరాబాదురాష్ట్ర యుద్ధ సహాయము

మ. ఘ. వ. నిజాంగారి యుద్ధసహాయము

తంతీ ప్రతితంతులు

మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు . టీవల నే త మ స్వంతమునుండియుద్ధసహాయార్థము ౫౦,౦౦౦ పౌండ్లను సర్ఫేఖాసునుండి ౫ లక్షల రూపాయిలను అనుగ్రహించినారు. ఆసందర్భములో శ్రీప్రభువుగారికిని హెచ్. ఇ. వైస్రాయిగారికిని మధ్యనడచిన తంతీలను హైద్రాబాదుజరీదాలో ప్రకటించినారు. అందలివిషయము లిట్లున్నవి.

౯ జూలై ౪౦. వైస్రాయిగారికి మ. ఘ. వ. నిజాంగారినుండి తంతి–

"సర్ఫేఖాసు ఎస్టేట్కు అధిపతులైన నేను నాకుటుంబముపక్షమునుండి ౫౦ వేలపౌండ్ల వి రాళమును ఇచ్చుచున్నాను. దానిని విమానద ళానికిగాని. ట్యాంకులకుగాని లేక యితరయుద్ధ సహాయానికిగాని వినియోగించవలెను. అట్టిదాని కి నిజాం సర్ఫేఖాసు అను నామకరణము ఉండ వలెను,దానినిమీరంగీకరింతురని నమ్ముచున్నాను.

ఏప్రశంసనీయమైన కార్యానికి మీరు ఈయుద్ధరంగములోనికి దిగినారో అట్టి కార్య ము అచిరకాలములో విజయవంతమగుగాక. ఎందుకన బ్రిటిషుప్రభుత్వమువారు చల్లనిఛాయ లో నరేంద్రమండలివారు పొందిన అనేకలాభాల ను వారు మరువజాలరు.

ఎచ్. ఇ. వైస్రాయిగారి ప్రత్యుత్తరము ౫ జూలై ౧౯౪౦

"మరలమీరు ౫౦వేలపౌనులను మీసర్ఫేఖా సునుండి యిచ్చినందులకు నేను గాఢముగాకృత జ్ఞుడనైయున్నాను. మీభక్తిపూర్వక సందేశము న్ను యీవిరాళవార్తనున్న తక్షణమే నేను చ క్రవర్తిగారికి తెలుపుకొనుచున్నాను.

౭ జూలైనాడు మ. ఘ. వ. నిజాంగారికంతి వైస్రాయిగారికేర

"కొంతకాలముక్రిందట తాము ఫ్రెంచిప్ర భుత్వానికి ౫లక్షలరూపాయిల నిచ్చినారని పత్రికలలో చదివితిని ఆమొత్తము అవిధంగా ఇ య్యబడుటవలన కలిగినలోటును పూర్తి చేయునిమి త్తమై నేను నా సర్ఫేఖాసునుండి అంతే మొత్తా న్ని ఇచ్చుకొనుచున్నాను. తాముదాని నంగీకరిం తురని నముచున్నాను"

వైస్రాయిగారి జవాబు.

"౭జూలైనాటి తంతీద్వారా తెలిపిన విరాళ మును నేను అతిగాఢముగా ప్రశంసించుచున్నా ను. ఫ్రెంచివారికిచ్చిన మొత్తాన్ని భర్తీచేయుట కై తాము ౫లక్షలిచ్చినారు. నేను అత్యంతకృ తజ్ఞతతో దానిని స్వీకరించుచున్నాను. అయితే నేనుమీతో చెప్పవలసినవిషయమేమంటే నిజం గా ఆమొత్తం ఫ్రెంచివారికియ్యకుండ ౧౦౫ నులో అమానతుగా ఉంచబడియుండెను పరిస్థి తులు విశదపడవలెనని నిరీక్షించుచున్నాను. లే కుంటే ఇతరుల చేతులలో మొత్తము పడగలదు. ఈకష్టకాలములో తాము తమసహాయమును మ రొకమారు నిరూపించినందులకు నేనుచాలా అ నందించుచున్నాను."

హరికేన్ ఫండు

హైద్రాబాదుసంస్థాన జాగీర్దారులపక్షాన మూడుబాంబర్లు (అనగా బాంబులువేసి యుద్ధ ముచేసేవిమానాలు) బ్రిటిషువారికి బహుమానము చేసేనిమిత్తమై నవాబ్ మొయినుద్దౌలా గారును న వాబుసాలార్జంగుగారును తమసోదర జాగీర్దారుల ను హెచ్చరించియున్నారు. అందు నవాబు సా లార్జంగుగారొక్కరే ౧ విమానాన్ని సిద్ధము చేయించియిత్తుమన్నారు–

దిల్కుషాలో యుద్ధసహాయార్థము సభ

గురువారము ౧౧జూలైనాడు రై.అ. సర్ అక్బ రుగారి దిల్కుషాభవనములో యుద్ధసహాయార్థమై సభసమావేశమయ్యెను, నవాబులు, రాజాలు, గొప్పగొప్ప అధికారులు సభలో పాల్గొనిరి.

ఆసభలో ప్రధానమంత్రిగా రిట్లు తెలిపిరి.

మ ఘ వ. నిజాంప్రభువుగారు తమ సొంతఆస్తి నుండి ౫౦వేలపౌన్లు చందా వేసినారు– మరియు తమసిర్ఫేఖాస్నుండి ౫లక్షలరూపాయిల విరా ళమును గ్రహించినారు– ఈయుద్ధము స్వాతం త్ర్యవిజయానికై చేయబడుచున్నది– ప్రతి భారతీ యుడును సహాయపడవలెను– ఇండియా బ్రిటిషు సామ్రాజ్యానికి పూర్తిగా తోడ్పడుచున్నదనియు అందులో హైద్రాబాదురాష్ట్రము భారతదేశాని కంతకును మార్గదర్శిగా నున్నదనియు మనమిప్పు డు నిరూపించవలెను– ప్రధానమంత్రిగారి యనం తరము నవాబు మెహిదీయార్జంగు బహద్దరుగారు ను జాపన్నాలాల్ గారును ఉపన్యసించిరి.

తదనంతరము ౩లక్షల యుద్ధప్రబాకీలుఇయ్య బడెను– అందులో౧లక్ష పన్నాలాల్బన్సీలాల్ గారిచ్చిరి– ఒకటిన్నరలక్ష రాజా మహేశ్వగీర్జి, బద్రూకా, ఇటాలియా, శ్రీధరనాయకు గోవింద నాయకు గారలిచ్చిరి.

నవాబుల చందాలు

నవాబు కమార్యార్జంగుబహద్దరుగారు తమ యెస్టేటునుండి ౫౦వేలరూపాయీ లిచ్చినారు– జాగీర్దారులనుండి చందాలు వసూలు చేయుటకు ఈక్రిందివారేర్పాటు చేయబడినారు–

రాజామహబూబుకరణ్, రాజాకరణ్ప్రసా ధు, నవాబు దోస్తుమహమ్మదుఖాన్, నవాబువలీ దర్ ఖాన్. మీర్ అక్బరలీఖాను, సూరదాసు, అక్బరీజాఫరు నవాబు ఎగ్బాల్ అలీఖాన్ గారలు–

యుద్ధసహాయార్థము నవాబు రహమతు యా ర్జంగుబహద్దరుగారు [illegible] రూపాయిల వసూలు జేసియిచ్చినారు– ౧౫,౫౦౦ రూపాయిల వాగ్దా నముగైకొన్నారు– అందులో [illegible] వసూలు కూడా చేసినారు–

జిల్లాలలోని ఏర్పాట్లు

భూమ్యాదాయశాఖ డైరెక్టర్ జనరల్ గారు సూబేదారులందరకిని, తాలూక్దారు లందరకిని హైద్రాబాదు హరికేన్ఫండుకు చందాలువసూ లుచేయుటకై ఆజ్ఞలంపియున్నారు.

రెవిన్యూకచ్చేరీలో [illegible] జూలై [illegible] [illegible]. అక్కడకూడిన మాల్ అధికారులకందరికిని ద్ర వ్యసహాయమునుగురించి యుపన్యసించబడెను. అ ప్పుడు [illegible] రూ॥ అక్కడనే వసూలయ్యెను. ఎక్కడవసూళ్ళకుగాను ఉపసంఘాలు స్థాపింపబ డెను. జిల్లాలోనిజనులు తప్పకుండా యుద్ధానికి సహాయముచేయుదురనియు అందుచేత పల్లెజనుల వరకు ప్రభుత్వమువారి కోరికను తెలియజేయవలె ననియు సూబేదారులకును ఆజ్ఞలంపబడినవి. జను లు తామిచ్చినదానికై రసీదుపొందవలెననియు ముందుకాలము తాము యుద్ధసహాయముచేసితిమి కదాఅని జ్ఞాపకము చేసుకొనుటకై ఆ రసీదులను ఉంచుకొనుటకు జనులకు తెలుపవలెననియు ఆజ్ఞ లో కలదు.

చందాలు

౧౦జూలైనాడు హరికేన్ఫండుకు [illegible] చి ల్లరహాలీలును [illegible] చిల్లర కల్దారులు వసూల య్యెను. పూర్వము రెండుదినాలదికూడ కలిపి మొత్తము [illegible] చిల్లరహాలీలును [illegible] చి ల్లరకల్దారులును వసూలయ్యెను, అందులో ము ఖ్యులు ఏ. శ్రీనివాసరావుమదలియారు ౫౦౦ న॥ గౌస్యార్జంగు ౩౦౦ పి సీ లోబో [illegible]. న॥ షౌకతుజంగుగారు [illegible]రూ. ౧౦౦ రూపా యిలు. [illegible] రూ, [illegible]రూ. [illegible]. [illegible]. ౧౦రూ. యీప్రకారము చందా యిచ్చువారు వందలకొల దిగా ఉన్నారు.

౧౨జూలై శుక్రవారము నాటివరకు పై ఫండు లో [illegible] హాలీలును [illegible] కల్దారులును జమాఅయినవి. అందులో ముఖ్యమై నచందాదారులు అబ్దుల్రజాక్ కంపెనీవారును నవాబు దౌలత్ఖాను గారు తలా ౧౦౦౦ రూపాయి లు ఫిదాతలీ పెట్రోల్కంపెనీవారు అజీజ్కంపె నీవారు తలా [illegible]రూ॥ మహమ్మద్ యూనస్ కంపెనీ, మీర్హసన్ తలా [illegible]రూ. రాజా పన్నాలాల్ గారు పదివేల రూపాయిలు రాయి బహద్దరు క్రిషన్సుఖదేవుగారు [illegible] గోలీకి షన్ మురళీధరుగారు [illegible]రూ. మోహన్లాల్ గంగాభిషన్ ౩౦౦౦రూ. ఖా. బ అహ్మద్అల్లా వుద్దీన్, పన్నాలాల్ లహోటీ ముత్యాల శంకర య్యగారు తలా [illegible] రు. ఉ రా.సా. బూరు గు మహాదేవుగారు [illegible] రూ శిక్కపల్లి రాజా రామలింగారెడ్డిగారు ౧౦౦౦రూ. న॥ [illegible] గు బ॥గారు [illegible]రూ. అర్. డబ్ల్యూ. హడ్సన్ గారు[illegible]రూ. ఇటాలియా రఘునాథమల్ బ్యాం కర్ అబ్దుల్అజీజ్ఖాన్ మహరాజువారు బేగం [illegible] గారలు తలా[illegible]రూ. జాన్కంపె నీ [illegible]. నవాబు కాజింయార్జంగుబహద్దరుగా రు [illegible]రూ. మరియితరులును చందాలు వేసి నారు.

హరికేనుకు మరికొన్ని చందాలు

న॥ మిర్జాయార్జంగ్ గారు	౨౦౦
లియాఖతుల్లాఖాన్ గారు	౬౦౦
రిజిస్ట్రేషన్ కచ్చేరివారు	౨౦౦
అహ్మద్ మొహియుద్దీన్ గారు	౧౦౦
ఇతరులు	౭౦

యుద్ధసహాయకనిధి

	హాలీలు.	కల్దార్లు.
౧-౭-౪౦ నాటివరకు వసూళ్లు	[illegible]	[illegible]
డిటో నెలచందాలు	[illegible]	+ [illegible]

౧-౭-౪౦ తర్వాత వసూళ్లు ఖమ్మం అడవీ శాఖవారును, బూర్గుపాడు అడవి అమీను, జా ఫ్నా తహసీల్దారు. పర్భనీ పబ్లిక్ వసూలుశాఖ, మహదేవపూరు తహసీల్, ఔరంగాబాద్ న్యా యస్థానము, సింగనూరు తహసీలు, ఆసిఫాబాద. తాలుకదారు. బీడ్, అంబడ్, అష్టి, గంగాపూ రు. మెదకు, గిర్వానీ, కొడంగల్, వరంగల్, ఉట్నూరు, జన్గాం, మొయినాబాదు, ఖందార్, నాందేడ్, కరీంనగరు ను ప్రాంతాల తహసీ ల్దార్లు ఇతర అధికార్లద్వారాను వసూలైన మొ త్తాలు [illegible] హాలీలు [illegible] కల్దారులు.

అలయన్సు భీమాకంపెనీ

హైదరాబాదు (దక్కన్). అమర్దాదు ౭

అలయన్సు స్కాట్ గార్డర్ అను జర్మన్ భీమా కంపెనీ ఇండియా ప్రభుత్వమువారు దేశరక్షణ శాసనమునుసరించి ఫర్గూసన్ కంపెనీవారిని తాత్కాలిక ఏజంటుగా నియమించినారు. [illegible] సంవత్సరాంతమువరకు పాలిసి దారులకు యివ్వవలసిన బోనసు, లాభము వడ్డీ వగైరాలను ఆకంపెని బాధ్యతవహించజాలదని బ్రిటిషు ప్ర భుత్వమువారు ప్రకటించినారు.

ఆంధ్రోద్యమ కార్యకర్తలకు మనవి

హిందూ ప్రజామండలి మహాసభ ఈజూలైమా సాంతమున హైదరాబాదయందు సమావేశము గానున్నది దేశీయులెరిగినవిషయమే: ఈమహాసభ కు సభ్యులను ప్రతినిధులను చేర్చుటకై జిల్లాల లోను హైదరాబాదలోను చురుకుగా ప్రయ త్నములు జరుగుచున్న ఈ సమయమున ఆంధ్ర మహాసభపక్షము ఏమియు తెలుపనిచో నావి ధ్యుక్తధర్మములను లోపింపుమనని ఎంచితిని. హిం దూప్రజామండలియొక్క ఆశయములతోకాని కార్యవిధానముతోకాని నాకు ప్రసక్తిలేదు. ఆ వాదపవాదములచిక్కులలో పడదలచుకొనలే దు కాని ఆంధ్రమహాసభయొక్క ఆశయములు కార్యవిధానమును తెలంగాణాసోదరులకు జ్ఞప్తి కి తెచ్చుచు ఆంధ్రోద్యమముతో సంబంధమున్న కార్యకర్తలు, వారు కార్యకారిణీసభ్యులు అయి ననుసరే, జిల్లాసంఘసభ్యులు అయిననుసరే, లే దా సాధారణసభ్యులుఅయిననుసరే తమబాధ్య తలను ఈ క్లిష్టసమయమున గుర్తించవలసిన తరు ణమాసన్నమైనది. ఆంధ్రోద్యము నిష్పాక్షిక ఉ ద్యమమని కార్యకర్తల దయా పగా ఎరిగినవిష యమే. ఈ ఉద్యమము ౨౦ సంవత్సరములనుం డి తెలంగాణా బీదసాదలకును, నిరుపేదరైతు లకును చిన్నచిన్న వ్యాపారస్థులకును, కాయక ష్టముచేసికొనిపెట్టివాకిరివారికిని తనశక్త్యానుసార ము సేవచేసినది తెలంగాన ప్రాంతమునొక్క సర్వతో ముఖాభివృద్ధినే తనముఖ్యాశయముగా ఏర్పరచుకొన్నది. జాతిమత, పక్షవిభేదములను పాటింపక తెలంగాణాలోని ప్రతివ్యక్తిని కష్ట కాలమున ఆదుకొనుటయే దీని సాంప్రదాయమై యున్నది. దేశములో వివిధఉద్యమములు ఉత్ప న్నమగు ఈకాలమున మనముమన సాంప్రదాయ ములను కాపాడవలసియున్నది తెలంగాణాలోని ప్రజాకార్యకర్తలు స్వభావసిద్ధముగానే మత, సాంఘిక, పాక్షికఉద్యమాలను ప్రోత్సహించ రు, ఒకపాక్షికఉద్యమానికి ప్రతీకారము ఇం కొక పాక్షికఉద్యమముకాదని తెలంగాణాలో ని కార్యకర్తలు సరీగా గ్రహించినవిషయమే ఒ కసంఘమువారు తమప్రత్యేకరాజకీయఆశయము లతో ఒకసంస్థను స్థాపించుకొనిన ఇంకొకసం ఘమువారు దానికిపోటీగా తమతమ ప్రత్యేకసం స్థలను స్థాపించుకొనుటలో పట్టింపు మంచిపద్ధ తికాదు. అదేప్రకారము ఒకసంఘము సైనిక సంఘటనమును తమకార్యవిధానములో చేర్చు కొనిన తక్షణమే ఇతరసంఘమువారు అదేవిధమై న సైనికసంఘటనమును తమకార్యవిధానములో చేర్చుకొనిన, రాష్ట్రమున అంతఃకలహములను, అ రాజకమును ఆహ్వానించుటయేయగును. తెలం గాణాలోని కార్యకర్తలందరు [illegible], సాంఘిక, పాక్షిక సంస్థలలో ఇమిడియున్న తత్వములను సరిగ తెలుసుకొనుదురని నమ్ముచున్నాను. మ త పాక్షికసంస్థలలో చేరినసంస్థలు అయినను కొన్నిసంస్థలు తమకార్యకలాపములు బాహాట ముగా జరుపుకొనె అవకాశములు పూర్తిగనున్న వి. వారిసభలు, కాన్ఫరెన్సులు నిరాటంకముగ అత్యంతవైభవముతో జరుగుచున్నవి. వాటికిబ లు జాతీయలక్షణములతోను సమష్టిరాజకీయ ఆ శయములతోను స్థాపించబడినసంస్థలు వివిధ అ వరోధములు ఆటంకములకు గురియగుచున్నవి. ఈలాటి సంస్థలు తమనిర్మాణకార్యక్రమమున కు సంబంధించిన సాధారణసభల సమావేశపర చుకొనుటకైనను అనేకచిక్కులు ఆటంకములు కలుగుచున్నవి. ఇదిమనదురదృష్టమే. ఇది ప్రస్తు తము చర్చనీయాంశముకాదు. పాక్షికసంస్థల లో సభ్యులుగాకాని, ప్రతినిధులుగాకాని చేరు టలో తొందరపడక కార్యకారిణీ సభానిశ్చ యమువరకు వేచికొనియుందురని తెలంగాణా లో పనిచేయుచున్న నాసహచర్యులతోను, కా ర్యకర్తలందరితోను సవినయముగా కోరుచు న్నాను

ఇట్లు
మం. రామచంద్రరావు
౧-౧౦-౪౯ ఫ.

న్యాయవాదికి శికింద్రాబాదు కోర్టు సనదు ఇచ్చుట

సికింద్రాబాదు (దక్కన్) జూలై ౧౦

శికింద్రాబాదు వాస్తవ్యులును, బొంబాయి హైకోర్టు అడ్వొకేటును అయిన శ్రీయుత ఎం. సర్వారావు బి.ఏ., ఎల్ఎల్ బి గారికి గౌరవ నీయులగు హైదరాబాదురెసిడెంటుగారు శికింద్రా బాదుకోర్టులలో ఈసంవత్సరమునుండి ప్రాక్టీసు చేయుటకు సనదునొసంగినారు. వీరు యింతవరకు ౩ సంవత్సరములు బ్రిటిషుఇండియాలో ప్రాక్టీ సుచేసినారు.

ప్రయాణీకుల ఇబ్బంది

ధర్మశాలను సొంతయిల్లుగా చేసికొనుట

ఆవరణాం పాయిఖానా అయింది

మహబూబునగరం, షహరేవర్ ౧

ఇచ్చట తూరు, కమానుయొద్ద ఒక అంజనేయదేవాలయముకలదు. ప్రయాణీకులకు విశాలమైనస్థలముకూడకలదు. ఆలయము వెనుక వేరొక ధర్మశాలగలదు. అధర్మశాలలోశఠకవింటేరాఘవశాస్త్రి యను బ్రాహ్మణుడు సకుటుంబముగా పది సంవత్సరములనుండి కాపురముచేయుచు ఆలయముముందుభాగములోదిగుప్రయాణీకులను కష్టపెట్టుచు వారినితరిమి వేయుచున్నాడు. నేటి సాయంకాలము ఇద్దరుకాపువృద్ధదంపతులు ఆలయములోదిగిరి. వారినియిష్టమువచ్చినట్లు బూతులు తిట్టి వెళ్ళగొట్టెను. ధర్మశాలయని "దిగినందుకీ ప్రతిఫలమా?" అని శాస్త్రిగారిని దీవించుచు "అయ్యో! భగవంతుడా" యని యిల్లిల్లుతిరిగివిసిగి రోడ్డుపైనిద్రించిరి. శాస్త్రిగారు నూతనగృహనిర్మాణమునుచేసి ఆలయములోని ధర్మశాలవిడువక తనస్వంతగృహమును బాడిగకాయిచ్చి ఎవరైన "ఎందుకయ్యా నీయింట్లో ప్రవేశించవు" అనిఅడిగితే "మీరెవరయ్యా నన్ను అడుగుటకు" అనిగద్దించును. దేవాలయమున ఊడ్చు చాకిరీ కొరకై వీరన్న గారు ఒకమనిషినిఏర్పాటుచేసినారు. శాస్త్రిగారిపిల్లలుఆలయములోనే మలమూత్రాలు విసర్జించుచుందురు. విశాలస్థలములో మురికి కానుండును. ఇట్టివిషయములో చాప్పి చక్లేమనిషి "అయ్యా నీపిల్లలు పాయిఖానా చేసినారు" అనిఅడిగితే "ఛీ వెధవముండా" అని గద్దించి నెట్టగొట్టును. ఇట్టివిషయమై సర్కారువారు తగుచర్యతీసుకొనగలరనిప్రార్థన.

చెన్నూరు పఠనాలయము

ముస్లింపట్టాదారులకార్యదర్శియైన మహమ్మదుఇస్మాయిల్ గారు చెన్నూరుతాలూకా ప్రధానస్థలములో ముస్లింపట్టాదారులకొరకు ఒకపఠనాలయమునుస్థాపించినారు. మూడు ఉర్దూపత్రికలు తెప్పించుచున్నారు. వ్యవసాయ అటవీశాఖలకుసంబంధించినగ్రంథాల సమకూర్చి అచ్చట నుంచుచున్నారు.

వనపర్తిసంస్థానము

ఇనామీవిచారణ

హైదరాబాదు (దక్కన్), షహరేవరు ౪

3 షహరేవరునాడు అతియాత్ కచ్చేరీలో వనపర్తిసంస్థాన ఇనామీవిచారణ ప్రారంభమయ్యెను. విషయమేమంటే సంస్థానవిరాసతు అంగీకరింపబడినదికాని ఇనామీవిచారణ కాలేదు. విరాసతు ఫైసలాకాలములోనుండిన కర్నల్ ట్రెంచి గారిట్లువ్రాసియుంటిరి. "ఇనాముఅవిషయంలో వేరేవిచారణ కావలెను" దానిపై అతియాత్ లో ఇది ప్రారంభింపబడిరి.

ఇదేసందర్భంలో మహమ్మదు ఇబ్రహీం అనునతడు వనపర్తివారు తను హక్కున్న ఎక్కువ భాగము వశపరచుకొని అనుభవించుచున్నారనియు పూర్వమేహోదిధంగాఎవ్వరో ఈబాబతుకాగిదాలనుచూచి సృష్టపరచియుండిరని చెప్పేవాదన అబద్ధమనియు ఒక మొఖ్బరీ చేశియున్నాడు. ఇట్టిమొరను వనపర్తివారు ఇంతవరకు జవాబురాలేదు, ఇప్పుడుండు అతియాతు అధికారి ఈ విషయ ప్రాముఖ్యతనుబట్టిముప్పది(౩౦)వివాదాంశాలను Issues నిర్ణయించినారు. వీటిననుసరించి సంస్థానమువారును మొరపెట్టుకున్నవాడును తమతమ సాక్ష్యలను ప్రవేశపెట్టవలసినదని ఆజ్ఞాపించినారు.

3 షహరేవరునాడు కచ్చేరీలో ఈవిచారణ యెత్తుకొనబడగా సంస్థానవకీలు ఇట్లువాదించెను "ఇదివరలో వివాదాంశాలను నిర్ణయించకపోతిరి, సాక్షాలు ఇంతవరకే ఆయిపోయెను వకీళ్ల వాదాలుకూడ ముగిసిపోయెను. మరల రెడ్డివచ్చి మొదలెత్తుకొనుమను పద్ధతి యుండకెందుకు. కావునయిక అధికారి తమతీర్పును వినిపించేదొక్కటే మిగిలినది"

మొరపెట్టుకొన్నవానిపక్షములోని వకీలు ఇట్లువాదించెను.

"ఇదివరలో అయినవ్యవహారమంతయు అక్రమమైనది (బేజాబితా)ఈకేసులో మొఖ్బరీ అయ్యెను. సర్కారువారికి లాభం కూడా ఉన్నది. అట్టిచో వివాదాంశాలు నిర్ణయించుట చాలాముఖ్యం, అట్టినిర్ణయబద్ధమైన అంశాలపైననే సాక్ష్యముకావలసియుండును, సంస్థానమువారు ఈనిర్ణయానుసారము ఇంకేమైన కొత్తసాక్ష్యమిత్తురా లేక యిదివరలో యిచ్చిన దానిపైననే తృప్తిపడుదురా. సంస్థానమువారు

హరికేన్ ఫండు

హైదరాబాదు (దక్కన్),
షహరేవరు 3.

౭జులైనాడు హరికేన్ ఫండు నిధికిగాను ఖిఫీ ఫొన్యాయస్థానములో న్యాయాధికారి అధ్యక్షతలో సభజరిగెను అధ్యక్షులు యుద్ధసహాయమును రాష్ట్రమున్ను ప్రభుత్వమున్ను చేసిన సహాయాన్ని చాలాప్రశంసించుచు అందరునుగూడ ఇందులోసహాయపడవలెనని తెలిపిరి. అందుకై ఒకసమితి ఏర్పాటుచేయబడెను.

హరికేన్ ఫండుకొరకై మాల్గుజారీలో క్రాఫ్టను గారిఅధ్యక్షతలోమాల్ అధికారులసభజరిగెను. ఈయుద్ధవిశిష్టతనుగురించి క్రాఫ్టన్ గారు సభ్యులకువివరపరచిరి. ఈయుద్ధము అర్థిక మూలమైనదంతగాకాదు. ఆదర్శాలలోనే ప్రధాన భిన్నత కలదు. బ్రిటిషుసామ్రాజ్యము చిన్నచిన్న రాజ్యాలస్వాతంత్ర్యములో విశ్వాసముకలిగినట్టిది. జర్మనువారేమో ఇతరులను లోబరచుకొని కష్టపెట్టుటకై మాచుచున్నారు. జర్మనులే అన్నిజాతులకన్న మేలైనజాతివారుఅని వారిభావన. మాసామ్రాజ్యములో అన్నిభాగాలవారును సంతోషముగా యుద్ధసహాయానికి వచ్చినారు. ఇండియాకూడా చాలాసహాయము చేయుచున్నది. అందులోను ఈరాష్ట్రము మరీయెక్కువ సహాయముచేయుచున్నది. అందరును ఉదారముగా ద్రవ్యసహాయమివ్వవలెను. మెదకనూ బేదారు గారు సభలో మాట్లాడిరి. తర్వాత ఖురేషిగారును మాట్లాడిరి. ఆనాడే సభలో ౬౧౦౫ రూపాయీల చందా వేయబడెను.

చందాలు

హరికేన్ ఫండుకుగాను సోమవారమునాడు ౨౬౨౦౦ హాలీరూపాయలున్ను ౭౫౦౯ కల్దారు రూపాయీలున్ను చందాలువేయబడెను. అందు ముఖ్యమైనవి:—

రణీసాహెబా అమరచింత. హాలీ ౫౦౦౧. వల్లభదాసుభగవాన్దాసు ౧౦౦౦౦ రూ॥ కల్దారు. క్రాఫ్టన్ గారు ౬౦౦, క్రాఫ్టన్ సతిగారు ౧౦౦. సిద్దంసెట్టిరాజేశ్వరరావుగారు ౫౦౦, దేశ్ముఖు రంగారెడ్డి ఈరచ్చాచీనాయిగారు తలా ౫౦౦ రూ. తుదకు మునేదారుగారున్ను, ఖురేష్ గారున్ను, మున్నగువారు తలా ౩౦౦ రూపాయీలున్ను తక్కిన మొత్తము వందలకొలది మందియున్ను వేసిరి.

జాగీరు రైతులసంఘము

హైదరాబాదు (దక్కన్) షహరేవరు 3

శుక్రవారమునాడు హైదరాబాదునగరములో ఫీల్ఖానాలో శ్రీయుతకొండా వెంకటరంగారెడ్డిగారి శ్రీసదన భవనములో రాష్ట్రజాగీరు రైతులసంఘము క్రమపద్ధతిపై ఏర్పాటు కావింపబడెను. జిల్లాలనుండి సుమారు ౩౦-౪౦ మంది శ్రద్ధతో అదేపనిగా సభలోపాల్గొనుటకు వచ్చియుండిరి. స్థానికులలో ప్రముఖులైనవారును వచ్చియుండిరి. వచ్చినవారిలోనుండి యీక్రిందివిధముగా ఏకగ్రీవసమ్మతులతో ఎన్నికలు జరిగెను.

శ్రీ గణపతిరావు దేశపాండ్యాగారు అధ్యక్షులు

,, యం. నరసింగరావుగారు ఉపాధ్యక్షులు

,, కొండా వెంకట రంగారెడ్డిగారు కార్యదర్శి.

,, వి. కేశవరావుగారు. కోశాధికారి.

వీరుకాక సాధారణసభ్యులు ౧౦ మంది ఎన్నుకొనబడిరి.

ఈ సంఘముయొక్క సంపూర్ణనియమాలను నిర్ణయించుటకు ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేయుచున్నారని తెలిసినది. ప్రస్తుతము ఈ సంఘముయొక్క ముఖ్యోద్దేశములిట్లు నిర్వచింపబడినవి:

రైతులలో పరస్పరం సహానుభూతి కలిగించుట ఖాల్సా రైతులకే సౌకర్యాలున్నవో అవన్నియు జాగీరు రైతులకు కలిగించుట.

జాగీరుప్రజల సర్వతో ముఖాభివృద్ధికై ప్రయత్నముచేయుచుండుట. ఈ కార్యక్రమాన్ని శ్రీ వెంకట రంగారెడ్డి అధ్యక్షతవహించి నడిపిరి. వచ్చినవారికని రెడ్డిగారికిన్ని కృతజ్ఞతావందనములతో సభ రాత్రి ౮ గంటలవేళ ముగిసెను.

మున్నేవారిఅను పేర రుసుముపొందుచున్నారు. అది ఖాల్సా సర్కారులో చేరవలసినదే ఎందు ... ౧౩౫౦ హిజ్రీలోనే మున్నెవారి రుసుముల ... చేయవలెనని ఫర్మానులయిఉండెను.

... ఇంకా జరుగుచుండగానే కచ్చేరీ ... విచారణను మరల ౨౧ షహరేవరునాటికి మార్పుచేసిరి.

(ద-న్యూ)

"సంస్కృత భాషను గోలకొండ"

ఇదేమిశీర్షికనోయేమో. పెళ్ళికతో అనుమలరాఘవశర్మ అనేవారు ఒకపుట నిండుగా దివ్యవాణిలో ఏమేమోవ్రాసినారు, అదియావిధంగా ఉన్నది. తుదిలో "ఇన్నిటికి మూలకారణమగు సంస్కృతభాషయొక్క ప్రాముఖ్యతను గోలకొండపత్రిక తగురీతిగా తెలిసికొని ప్రవర్తించుగాక"అని యున్నది. అంతేయేమో మధ్యన మరెచ్చటను గోలకొండపత్రిక పేరులేదు. ఈ దీర్ఘవ్యాసానికి కారణమేమి! ఆలోచించగా గోలకొండపత్రికలో "మతవిచారణసంఘాలు" అను సంపాదకీయములో వ్రాసిన విషయ విమర్శ అని తేలుతుంది. అయితే యింతదూరము అనుములవారు సంస్కృతభాషా ప్రాముఖ్యతను ఎత్తిచూపుటయెందుకు! సంస్కృతము మంచి భాషగాదు. దానిలో పసలేదు సారములేదు. అని యేమైనా ఒకమాటనైనా గోలకొండ సంపాదకీయములో లేదే! మరెందులకీశ్రమ. అయితే గోలకొండ సంపాదకీయములో వ్రాసినదేమి? వీరువ్రాసినదేమి?

మతశాఖా కమిటీవారు ఒక్క సంస్కృత పాఠశాలను జనుల ఆధ్యాత్మికోన్నతికై ఏర్పాటుచేయదలచినియు దాని వలన ప్రజలకు లాభమాకాదాఅనియు విచారించిరి. అట్టిబడిలో వేదవేదాంగాలు అందరకిన్ని నేర్పుదురా; శ్రీశూద్రులు సంస్కృతము చదువవచ్చునా? వారికి వేదాధికారమున్నదా? లేనిచో ఈ సంస్కృత పాఠశాలలో మరేమినేర్పుతారు? అట్టివేదవేదాంతేతరబోధ ఆధ్యాత్మికోన్నతి కుపకరించునా? ఇట్టిసవాళ్లు పైసంపాదకీయములో నున్నవి. పైవాటిలోక్కదానికిన్ని జవాబులేదు. నేలవిడిచి సాముచేసినట్లుగా తదితరాలన్నీ అనుములవారు వ్రాసినారు. సంస్కృతభాషా ప్రాముఖ్యతనుగూర్చి యితరమతస్థుల మాటయేమోకాని యే హిందువుకున్నూ ఆక్షేపణములేదు. మరి గోలకొండపత్రిక వారికినిలేదని స్పష్టముగానే కనబడుచున్నది.

శర్మగారు తమ వ్యాసములో ఇంకొక వాక్యమును వ్రాసినారు. "న్యాయవాదులను పేరుతో ప్రతిస్వల్పవిషయమునందును అధర్మము చేయుచున్న వృద్ధజంబూకములు (కమిటీయందు) చేరకున్నచో బాగుండును." ఈవాక్య మెవ్వరినుద్దేశించివ్రాసినారు. స్పష్టముగా ఎందుకుచెప్పరు. ఆ న్యాయవాదులెవరు ఏ స్వల్ప విషయాలలో అధర్మముచేసినారు. వారు వృద్ధజంబూకము లెట్లయిరి? అటుపోయిఇటుపోయి న్యాయవాదిజాతినే తిట్టిపోయుట ఏధర్మలక్షణము? నిష్కారణముగా ఒకసంఘాన్నిదూషించుట అధర్మము కాదా యేమి?

జనులకు తమమాతృభాషయే సరిగారానప్పుడు సంస్కృతబోధ యెందుకయ్యాఅనుట తప్పేనా? మాతృభాష మొదలు నేర్పవలెను తర్వాత సంస్కృతము నేర్పితే మరీమెరుగే. కావున యేదో ఒకటి అర్థమువచ్చినట్లుగా వ్రాయడం దివ్యవాణివారువేయడం బాగాకనిపించదు. సుమారు మూడుమాసాలక్రిందట ఎవ్వరో పేరువిలాసము కనబరచకుండాగోలకొండసంపాదకులను బూతులు తిట్టివ్రాసితే దానిని దివ్యవాణివారు ప్రకటించిరి. కాని గోలకొండవారు దానికి జవాబియ్యకుండుటనుజూచి మావంటిఉభయపత్రికాపాఠకులకు చాలాఆనందమైనది. పత్రికాధిపతులును తమబాధ్యతనుగుర్తించి వ్యక్తిదూషణములతో కూడినవ్యాసాలను ప్రకటింపకుండిన బాగుండునని మనవిచేసుకొనుచున్నాను.

(కే. యం. నరసింగం.

ఖాన్ బహద్దర్ బిరుదు

హైదరాబాదు (దక్కన్), షహరేవరు ౪

జార్జిచక్రవర్తిగారి జన్మదినోత్సవసందర్భములో హైద్రాబాదు జిల్లాపోలీసు సహాయడైరెక్టరుగారైన మౌల్వీ సయ్యదలీఖాసింగారికి ఖాన్ బహద్దర్ బిరుదము ప్రసాదింపబడినది.

జంగంపల్లిలో పోస్టాఫీసు ఎగిరిపోవును

(స్వ-వి)

కామారెడ్డి, తే ౩-౧౦-౪౯ ఫ

కామారెడ్డితాలూకాలో చేరిన జంగంపల్లి గ్రామం ౨౦౦౦ జనసంఖ్యగలది. అయినను చాలాకాలమునుండి పోస్టాఫీసులేకపోవడముచే ౧౨ కోసులకొకపర్యాయమైనను ఉత్తరములు చేరుట బహుకష్టముగా యుండెను. జాచి సాకుపరము మిత్రులగు మి. గోలీ విశ్వనాథం గుప్తగారు నిండా శ్రద్ధగైకొని తనుకార్యాయిజరిపి టప్పాళాఖవారి ముతాలబాప్రకారం ౭౫ రూ. ధనమును చెల్లించినందున, చ౧బహమన్ ౧౩౪౯ ఫ-నాడు ఇచట పోస్టాఫీసు స్థాపితమయ్యెను. దైవానుగ్రహమువల్ల ఉత్తరములు మనిఆర్డరులు, రిజిష్టరీలు, పార్సెళ్ళు మొదలగునవి రావడము పోవడమున్నూ గలదు, తద్వారా సర్కారువారికి నెలకు రూ. ౨౦ లకు తక్కువగాకుండ ఆదాయమున్నట్లు వినగలుగుచున్నాను. అట్టిటప్పాళాఖాకు మరల ధనమవశ్యకోరబడినది. అదెందుకో తెలియుటలేదు,

సంస్కృత పాఠశాల

బాదేపల్లి, ౨-౬-౪౦

౨౨-౬-౪౦ నాడు ప్రకటించబడిన వేదశాస్త్రోద్ధరణీ పాఠశాలవిషయమును ఏతద్గ్రామవాసులమగు మేము దానిని విమర్శించుటకు పాఠశాలకు వెడలి ఆ అధ్యక్షులవారిని విచారించి దానిని బాగుగా పరిశీలించితిమి. అప్పుడు పైప్రకటన పాఠశాల విరోధులచే ప్రకటింపబడిన అబోహావార్తయని మాకునిశ్చయమైనది. ఇంతకులోగాయుండిన అధ్యాపకులు వేతనములేక వెడలిరని వ్రాయుట అబద్ధము. వారు యిచ్చట ఎంత కాల ఉద్యోగిగాయుండిరో అంతవరకు తమవేతనము తమకు అందినట్లు వారి స్వహస్తలిఖితపత్రములు పాఠశాలయందుకలవు. విద్యార్థులకు పాఠశాలయందు యెట్టిబాధలులేవు. దానికి నిదర్శనము ప్రస్తుతము పాఠవాలవాసులగు విద్యార్థుల శ్రద్ధాభక్తి యుక్తవచనములే. విద్యార్థులకు పూర్వమురీతి అన్నదానపూర్వకముగా స్వగృహ పఠనసహాయమును నడుపుచున్నారు.

ఇట్లు
అభిప్రాయకులు
స్థాయివైశ్యసంఘము

సదాశివపేటలో బాల్య వివాహ నిషేధ తీర్మానము

సదాశివపేట, జులై ౫
(ఓ. వి.)

నేడిక్కడ స్థానిక ఆర్యసమాజ కార్యాలయములో సత్సంగసభయందు బాల్య వివాహనిషేధము సర్వసమ్మతముగ తీర్మానింపబడెను. ఇట్టి తీర్మానము శాసనసభా కార్యదర్శిగారి వద్దకుపంపబడెను.

ఈక్రిందివిధంబుగ తీర్మానింపబడెను:-

"మేము బాల్యవివాహ నిషేధమును శక్తి కొలది సమర్థించుచున్నాము. ఈశాసనము మా ధర్మశాస్త్రములకు వేదములకు అనుకూలమైయున్నది. బాల్యవివాహముయొక్క కురీతిమధ్యకాలములో హిందూజాతిలో జొరబడినది.

మేము రాజభక్తిప్రజలము. ప్రభుత్వమువారితో ప్రార్థనయేమన మాప్రజల హితార్థందీనిని శాసించిపసిబాలల ఆశీర్వాదములపొందుదురు గాక.

పరిశ్రమల పరిశోధన

ఇండియా ప్రభుత్వము వారి కృషి

సిమ్లా, జులై ౧౨

పరిశ్రమల పరిశోధనసంఘమువారు సిఫారసు చేసిన ప్రణాళికలు సుమారు ఎనిమిది ఇప్పుడు ఇండియా ప్రభుత్వముచే ఆమోదింపబడినవి. వీటివలన పరిశ్రమల నడుపువారికిని, పరిశోధనలు చేయువారికిని పరిచయ మెక్కువగును. శాస్త్రజ్ఞుల ఉపసంఘములకు ఈప్రణాళికలు పంపబడినవి. మూడునెలలకొకసారి పరిశోధనసంఘమునకు నివేదికలు పంపుదురు. ఇండియాలో ప్రస్తుతము అనేకశాఖలందు వేరువేరుసంస్థలు పరిశోధనలుచేయుచున్నవి. అవి ఒకేవిషయమునుగూర్చి పరిశోధించుచున్నందున వృథా కృషి యగుచున్నది, ఉదాహరణకు ప్లాస్టిక్కులు, పెట్రోలియం పరిశ్రమలను గూర్చి ఒకరికి తెలియక వేరొకరు పలువురు శాస్త్రజ్ఞులు పరిశోధనలు చేయుచున్నారు. పరిశోధనలుచేయుచున్న వారందరినికలిపి సహచర్యముండునట్లు చేయుటే ఈ సంఘమువారి ముఖ్యోద్దేశము. యుద్ధమువచ్చుటచేతనే యీపరిశోధనసంస్థ స్థాపించుటకు ప్రోత్సాహముకలిగినను, ఇది శాశ్వతమైయుండినను పరిశోధన సంఘముపనులుమాత్రము యుద్ధావసరములకేగాక, పరిశ్రమలన్నిటికి సహకారిగానుండుటకు ఉద్దేశింపబడినవి.

నూనెవిత్తులు

విత్తులనుండి తీసిననూనెను పరిశ్రమల కుపయోగించుట సాధ్యమగునాయని విచారించుటకొక ప్రణాళిక ఆమోదించబడెను, ఒకవిధముగా ఎగుమతులు లేకపోయినందున నూనెవిత్తులు యూరోపుమార్కెటులకు ఎగుమతిచేయుట తగ్గిపోయెను! ఎగుమతిచేయబడినవిత్తులు తిరిగివంటచెరకునూనెగామారి ఇండియాకు వచ్చుచున్నది. ఈవిత్తులను ఇండియాలోనే ఉపయోగించుటవసరమని బోర్డువారు నిశ్చయించి, అందుకుతగు సాధనము లరయుచున్నారు,

రెండవది రాయను, కృత్రిమ పట్టుతయారుచేయుటను గూర్చినది. ఈసరకునకు ప్రస్తుతము పోటీగయున్నను ప్రజలలో కొన్ని తెగలవారికి యీసరకు యిష్టములేకున్నను, దీనికి గిరాకి యెక్కువగనున్నది దిగుమతి ఎక్కువగ నేయున్నది. కనుక మనదేశములోనే రాయను పరిశ్రమ స్థాపించుట మంచిదని తోచెను. దీనినిగూర్చి పరిశోధన యిదివరకే చాలవరకుజరిగెను. "షైలతుస్థాటు" యంత్రముగూడ స్థాపించబడును. కేంద్రప్రభుత్వసంఘమువారు యీపనికై రూ౹౧౦౦౦౦ ఓసంగిరి, పరిశోధనసంఘము యిందుకొక ౫,౦౦౦ గ్రాంటు చేయగలసియున్నది

తెలిస్కోపుఖోగాలు తయారుచేయుటకు నూనెలోకూడిన ముద్దపదార్థములను ఉపయోగించుటనుగూర్చి వేరొక ఉపసంఘము ఆలోచించుచున్నది. ఇప్పుడుపయోగించబడుచున్న లేబులెటువంటివైనను యీపదార్థముగూడ ఉపయోగపడును,

గంధకము

గంధకముతయారుచేయుటకూడ పరిశ్రమలకు అవసరము. దీనినిగూర్చికూడ పరిశోధనజరిగెను. ఇండియాలో కొన్నిచోట్ల ముఖ్యముగా బెలూచిస్థానములో గంధకపుగనులున్నవి. కావున అచట త్రవ్వించవలెనని భూగర్భశాస్త్రజ్ఞుడు తెలిపెను, కొన్ని కార్యాలయముల ఏర్పాటులు జరిగినపిమ్మట యీపని జరిపించబడును.

చెరుకుపిప్పినుండి పవరు ఆల్కహాలుకాని యింకేమైనను చేయుటనుగూర్చి వేరొక ఉపసంఘము విచారించుచున్నది.

'అంజుమనె రిఫాహె ముఫ్లిసీ ఇస్లాం

సిద్దిపేటలో స్థాపితమైన మరొకక్రొత్త మతపాక్షిక సంఘము

సిద్దిపేట గ్రామములో 'అంజుమనె రిఫాహె ముఫ్లిసీఇస్లాం" అనుపేరుతో నొకసంఘము మహాబూబుబల్లిసాహెబు వకీలు హైకోర్టుగారి యాజమాన్యమున యేర్పరచబడినది. దానిలో తమతమ ఆదాయములనుండి రూపాయికి ఒకఅణాచొప్పున దినదినమేకాని, వారమున కొకతడవనేకాని నెలకొకతడవనేకాని, వారివిశ్వాసపూర్వకంగ నిచ్చువారలుమాత్రమె సభ్యులుగా చేర్చుకొనబడుదురు. సంఘముయొక్క ముఖ్యోద్దేశము లేవనగా యిస్లాంమతమున బీదతనమును శక్తికొలది తొలగించుట బీద ల కు సంఘాదాయమునుబట్టి సహాయము, చేయబడును. ప్రస్తుతము అందులోసుమారు పదిమందిసభ్యులుగా చేరినారు.

కాంగ్రెసు కార్యసంఘ నిర్ణయముపై మహాత్మనివ్యాఖ్య

పూర్వతీర్మానములకును ఇప్పటిదానికిని భేదము

వర్ధాగంజ్, జులై ౧౧

కాంగ్రెసు కార్యసంఘమువారు గావించిన ప్రకటననుగూర్చి గాంధిమహాత్ముడు ఈక్రిందిప్రకటన గావించినాడు:—

"భవిష్యత్తు నిర్ధారణచేయు కార్యసంఘనిర్ణయము ఇప్పుడేపత్రికలకి వ్వబడినదను వార్తను నేనిప్పుడేవిన్నాను. అతీర్మానము నాసమక్షములోనే ఆమోదించబడెను. కానిఅదిపత్రికలవేయబడక ముందు నేనేమియు చెప్పవలచుకొనలేదు. సభ్యులు పూర్తిగా అయిదు రోజులు వివాదములతో సరిపుచ్చుకొనిరని తలచుటగొప్పతప్పు. గొప్ప బాధ్యతను నిర్వహించవలసిన భారమువారిపైనుండెను. అతీర్మానము రాంఘర్ తీర్మానము కంటెభిన్నముగా లేకున్నను, రాంఘర్ తీర్మానము యొక్క హృదయమునకు దూరమైనది. పలుమారులు అక్షరములేయున్నను భావముమారుచున్నది. ఇంతవరకు, ఏకారణముచేతనైననేమి, కాంగ్రెసువిధానమేమనగా, బ్రిటను స్వయముగా కాంగ్రెసు యొక్క ముఖ్యమైన కోరిక తీర్చినట్లయిన, తనకు సాధ్యమైన నైతిక బలమును ఉపయోగించెదననెనుగాని యుద్ధములో పాల్గొనజాలననెను. కార్యసంఘసభ్యులందరివైఖరి అవిధముగా లేకుండెను. కాబట్టి, ఇట్టిక్లిష్టసమయములో ప్రతిసభ్యుడును ఇతరులతో నిమిత్తములేకుండ తననిర్ణయమును తానుచేసికొనవలసియుండెను. అయిదురోజులను బ్రహ్మాండమైన హృదయశోధనజరిగెను. నేనొక చిత్తుతీర్మానమును వ్రాసితిని. ప్రతిసందర్భమునను అహింసయందు దృఢమైన విశ్వాసమున్నచో, లేదా తామెవరికి ప్రతినిధిలో వారలవిశ్వాసమట్టిదని సత్యముగా చెప్పగలిగిననో, నాతీర్మానమును అన్నిటికంటె శ్రేష్ఠమని దాదాపు అందరునుతలచిరి. కొందరికి ఏధైర్యము లేకుండెను. కొందరికి తమతమ మట్టుకు మాత్రము అవసరమైన విశ్వాసముండెదు,

గఫార్ ఖాన్ గారి రాజీనామ

తనవిశ్వాసము గూర్చియు, తాను ప్రేమించు ఖుదాయిఖద్మత్ గారల విశ్వాసమును గూర్చియు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారొకరు మాత్రమే నిశ్చయముగ లిగియుండిరి. కాబట్టివారుపోయినసారి వర్ధాతీర్మానము అయినవెంటనే తనకు కాంగ్రెసులో స్థానములేదని తీర్మానించుకొనిరి. వారికొక ప్రత్యేకర్తవ్యముండెను. వారిఅనుచరులయెడవారికి ప్రత్యేకకర్మముండెను. కాబట్టి కార్యసంఘమువారు సంతోషముతో వారిని కాంగ్రెసునుండి విరమించుకొననిచ్చిరి. అట్లు విరమించుకొనుటవలన వారు, నేనాశించుచున్నట్లే కాంగ్రెసుకుఇప్పటికంటె ఎక్కువసేవచేయగల్గుదురు. మనలో విరమించుకొనుచున్నవారము ప్రస్తుతము చేతేనట్లంకనిపించుచున్న విశ్వాసమును మామిత్రులకీయగలుగుదుమేమో, ఎవరుచూచినారు?

రాజాజీ తీర్మానమును రచించిరి. నాఅభిప్రాయము నాకు స్థిరముగానుండినట్లే రాజాజీకూడ తమఅభిప్రాయములో స్థిరముగానుండిరి. వారిపట్టుదల, ధైర్యము, సంపూర్ణవినయము ఇతరులను వారివైపునకు తిరుగునట్లుచేసినవి, అట్లుమారిన అందరిలోకిముఖ్యతముడు సర్దారుపటేలు. నేను వారినావదలుకొన్నచో వారుతన తీర్మానమును ప్రవేశపెట్టుతలంపుకూడలేక ఉండెడివారు. కాని నేను నాకెంతశ్రద్ధ ఆత్మవిశ్వాసము ఉన్నదనుచుందునో నామిత్రునకును అంతశ్రద్ధ, అంతఆత్మవిశ్వాసముఉన్నదని ఒప్పుకొనుచుందును. మనలనెదుర్కొనుచున్న రాజకీయసమస్యలయెడ మావైఖరులు అంతకంతకు ఒకదానినుండి ఒకటిదూరమగుచుండెనని చిరకాలముగా నాకుతెలుసును తానుఅహింసకుదూరమగుచున్నట్లు రాజాజీనన్ను చెప్పనీయరు. తానుఅహింసవల్లనే తనతీర్మానమును చేయవలసివచ్చెనని వారివాదము. అహింసపైనామిత్రుల ఆలోచనచేయుటవల్ల నాఆలోచన సరిగాపనిచేయలేదనివారు తలచుచున్నారు. నాదృష్టికలుషితమైనదనికూడ వారితలంపు. ఆదేఅభిప్రాయమును రాజాజీకే అన్వయింపజేయుటవల్ల ప్రయోజనములేదు అయినను తమాషాగానే నట్లుచేసితిని. నాకంటె భిన్నమైనవారి విశ్వాసమును ఆక్షేపించుట నావిశ్వాసముతప్ప మరియొకదర్శనను గానిలేదు అదిచెల్లదనితెలిసినదే. వర్ధాలో నేను కార్యసంఘమును నాఅభిప్రాయమునామోదించినట్లు చేయులేకపోతిని. అందుచే విరమించుకొంటిని. నాఅభిప్రాయము అంగీకారము కాకున్న, రాజాజీది ఒక్కటియేనిజమైన గత్యంతరమని నాకు స్పష్టమయ్యెను కాబట్టి, తుదివరకు రాజాజీ తప్పుత్రోవలోనేయున్నట్లు నేనుతలచుచు, వారప్రయత్నమును పట్టుదలతో సాగించుటకు ప్రోత్సహించితిని. ఆదర్శప్రాయమైన ఓర్పు, నేర్పు, ప్రతిపక్షులయెడ సహనముచూపి, రాజాజీతనవైపునకు అధిక సంఖ్యాకులను త్రిప్పుకొనగలిగెను. అయిదుమంది మాత్రమే తటస్థులుగనుండిరి. నాకు భయపడదగిన సమయముయ్యెను.

సాధారణముగా ఇట్టితీర్మానములు అధికసంఖ్యాకులఓట్లచే ఆమోదించబడును, కానిఇప్పుడు ఏకాభిప్రాయము లేకపోయెను రాజాజీ తీర్మానమును అమలు పరచవలెనని నేను సలహాయిచ్చితిని. అందువల్లతుదకు కార్యసంఘమువారు అతీర్మానమును ప్రకటింపనిశ్చయించిరి.

మంచికో చెడుకో కార్యసంఘమువారుచేసిన ఈనిర్ణయమునకు పైనచెప్పిన ఉపోద్ఘాతమునంతయు ప్రజలు తెలిసికొనియుండుటఅవసరము. బలవంతుల అహింసయందు స్థిరవిశ్వాసముగల కాంగ్రెసువారలు సహజముగా దూరముగనుండగలరు. ప్రస్తుతమునకువారు ఏమిచేయగలరనునది సంపూర్ణముగా అసంబద్ధప్రశ్న. రాజాజీ తీర్మానమే కాంగ్రెసు అన్నివిధముల ఆలోచించినిర్ణయించిన విధానముగును. కాంగ్రెసు నేనుకోరెడి మతసంబంధములేకుండ కేవలము రాజకీయవైఖరి గలిగియుండవలెనని ఎక్కువగా కోరుచుండిన వారలు ఈతీర్మానముచే సంతృప్తులై హృదయపూర్వకముగా దానిని బలపరచవలెను. ఇదేవిధముగ ముస్లింలీగువ్యు, తమసంస్థానాలనుగూర్చి తలచుదానికంటె ఎక్కువగా భారతదేశమునుగూర్చి తలచు సంస్థానాధీశులునుకూడ ఇట్లేబలపరచవలెను. బ్రిటిషు ప్రభుత్వము వారేదోనిశ్చయము చేసికొనవలెను. నాదేశము ఎంతకలుషితమైనదని రాజాజీ గారనుచున్నారో బ్రిటిషుప్రభుత్వమువారి విశ్వాసముకూడ అంతకలుషితమైననేగాని, వారుస్వాతంత్ర్యమును యివ్వకుండ యుండజాలరు. స్వాతంత్ర్యమును ఒప్పుకొన్నచో, తీర్మానములో తక్కినభాగమును తప్పక అంగీకరించవలసినదే.

భారతదేశమునకు తామెప్రభువులమనుచు ఈదేశమునుండి బలత్కారముగవారు సహాయమును లాగుకొందురా, లేక స్వతంత్రమైన భారతదేశము సంతోషముతో ఇచ్చుసహాయమును పొందెదరా—అనునదియే ప్రశ్న. నాసొంతసలహాను ఇదివరకే చెప్పియున్నాను. ఎల్లప్పుడును సహాయముచేయు సంసిద్ధుడనేయని వ్రాసియున్నాను. అసలహాను అంగీకరించుచో వారల కార్యము వృద్ధికాగలదేగాని తగ్గదు. దానినివారంగీకరించనిచో, నిష్పక్షపాతుడైన స్థిరమిత్రుడనుగా నేనువారికి చెప్పుసలహా ఏమనగా, కాంగ్రెసు యిచ్చుచున్న మిత్రసూచనలను బ్రిటిషు ప్రభుత్వమువారు త్రోసి వేయరాదు."

సత్యమేవ జయతే నానృతమ్

మౌలానా అబుల్ కలాం ఆజాదుగారి వివరణ

ఢిల్లీ జులై ౧౦

నేడు సాయంకాలము ఢిల్లీలో గాంధిమైదానములో అసఫలీగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగినది. సభకు పెక్కువేలమందివచ్చిరి.

భారతకాంగ్రెసు కార్యసంఘసభలో చర్చచేయబడిన విషయాలనుగురించి వర్ధాలో కార్యసంఘసభ జరిగినప్పుడు చర్చించ వీలులేకపోయిన అనేకవిషయములను గురించియు, సిమ్లాలో వైస్రాయి గాంధిమహాత్మునకు తెలియజేసిన సంగతులనుగురించియు కార్యసంఘమువారు ఢిల్లీలో చర్చించిరి

అహింసను వదలలేదు

భారతదేశమునకు స్వరాజ్యమును సమకూర్చుటకు కాంగ్రెసువారిటుపైనికూడా అహింసావిధానమునే అనుసరించుచుందురు.

రాజకోటదివాను రాజీనామా

సంస్థానపరిపాలనలో మార్పులు

రాజకోట, జులై ౧౦

రాజకోటసంస్థాన దివాను ఎన్. ఎన్. అంకాలేశ్వరగారు నేడు రాజీనామా నొసంగిరి. త్వరలో సంస్థానపరిపాలనమందు అనేకమార్పులు జరుగునని తలంపబడుచున్నది.

యువరాజుల రాక

హైదరాబాదు (దక్కన్), మహాబేదర్ ౧౩

శ్రీ బీరారు యువరాజా గారున్న, యువరాణీ గారున్న, వారి కుమారులున్న గురువారము ౧౧ జులైనాడు హైదరాబాదుకు బెంగుళూరినుండి విచ్చేసిరి.

దేశరక్షణ సమస్య

ఇండియాకు స్వరాజ్యము వచ్చినతర్వాతకాంగ్రెసువారు దేశరక్షణనిమిత్తము సేనలపైని ఆధారపడరనికూడ కాంగ్రెసువారు ప్రకటించవలెనని మహాత్ముడు యుద్ధప్రారంభమునుండి కోరుచుండెను. దీనినిగురించి వర్ధాలో చాలచర్చజరిగెను, కార్యసంఘమువారీ ఒక్కవిషయములో మాత్రము మహాత్మునిసలహా నెరవేర్చలేకపోయిరి.

మిశ్రమంత్రివర్గములు

దాదాపు మూడేండ్లపాటు కాంగ్రెసుమంత్రివర్గములు చాలరాష్ట్రములలో పనిచేసినవి, ఈమంత్రివర్గములు పరిష్కరించవలసివచ్చిన సమస్యలను పరిష్కరించుటలో కాంగ్రెసు పార్లమెంటరీసంఘమువారు చాలసారులు యితరపార్టీల సహాయముకోరినను అలాగు సహాయము చేయుటకు ఇతరపార్టీలవారంగీకరించలేదని ఆజాదు గారుచెప్పిరి.

ప్రపంచశాంతికి అమెరికా సూచనలు

అమెరికా లేఖకు జర్మనీ జవాబు

మన్రోసిద్ధాంతమునుగూర్చి అమెరికావారు జర్మనీకిపోయిన జూను ౧౭వతేదీన ఒకలేఖ పంపియుండిరి. ఆలేఖకు జవాబును జర్మనీవారుపంపినారు. ఈసిద్ధాంత మేమనగా అమెరికావారు ఈభూమిలో పశ్చిమార్ధగోళములో నుందురు; ఈభాగపు వ్యవహారాలలో పూర్వార్ధగోళమువారు జోక్యము కలిగించుకొనరాదు అనునది. అందుకు జర్మనీజవాబేమనగా అమెరికావారు యూరపు వ్యవహారాలలో జోక్యము కలిగించుకొనినచో తాము అమెరికావ్యవహారాలలో జోక్యము కలిగించుకొనము అని తెలిపినారు. ఈజవాబునుగూర్చి అమెరికా అధ్యక్షుడగు రూజ్వెల్టుగారి అంగీకారముతో అమెరికా స్టేట్ సెక్రిటరీఅయిన కార్డెల్‌హాల్ గారు ప్రకటించినారు. ఈప్రకటన జూలై ౫వతేది చేయబడినది.

జూను ౧౮వతేదినాడు అమెరికా శాసనసభయగు కాంగ్రెసులో ప్రవేశపెట్టిన ఒక చిత్తుశాసనములో పశ్చిమార్ధగోళమునందు ఏభూభాగమునుగాని అమెరికాకుచెందని ఒకరాజ్యమునుండి ఇంకొకరాజ్యమునకు మార్పుటకు అమెరికావారంగీకరించరని ప్రకటించబడెను. ఈఅంశమును జూను ౧౯వతేదిని జర్మనీకిని ఇటలీకిని అమెరికావారు తెలియజేసిరి. బ్రిటను, ఫ్రాన్సు, నెదర్లెండులకుకూడ తెలియజేసిరి.

అమెరికా యూరపురాజకీయాలలో వేలుపెట్టకుగాని తమవిధానముప్రకారము సాధ్యమగువో ఇతరరాజ్యాలతో కలిసి పనిచేయునని కార్డెల్‌హాల్ గారు స్పష్టపరచిరి.

అమెరికాశైఖరినిప విరించుచు రూజ్వెల్టుగారి కార్యదర్శియగు స్టీఫన్‌ఎర్లీగారు అమెరికా, యూరోపు, ఆసియాఖండాలలో ఏఖండపుభూభాగాలను అఖండంవారే ఎవరిక్రింద ఉండవలెనో తేల్చుకొనవలెననిరి. అమెరికావారి ప్రాంతంలో బిటను, జర్మనీ, ఫ్రాన్సుల భూభాగాలున్నచో వాటిని ఎవరిక్రింద ఉంచవలెనను విషయంలో అభూభాగాలప్రజల యిష్టమునకు వదలవలెనని స్పష్టపరచిరి. ఇట్లైనా ప్రపంచశాంతి యుండుననిరి.

జూలై ౫వతేదినాడు పత్రికల ప్రతినిధులతో సంభాషణలో రూజ్వెల్టుగారు ప్రపంచశాంతికి అయిదుషరతులవసరమనిరి, ౧ పరజాతిపై దండెత్తునను అభయము, ౨ ఒకదేశవార్తలు ఇంకొకరికి తెలియుట, ౩ మతస్వాతంత్ర్యము, ౪ వాక్స్వాతంత్ర్యము, ౫ దారిద్ర్యవిముక్తి—ఇవి అయిదుషరతులు. అమెరికాలో జర్మనీ, ఇటలీల రాజ్యాలవంటి రాజ్యాంగమును కోరువారు పూర్వముకంటె ఎక్కువమంది యుండుటవల్ల ఈసూచన చేయవలసివచ్చెనని స్టీఫన్‌ఎర్లీగారు సూచించినారు.

బెజవాడ కాలేజి శంకుస్థాపన

డా. కట్టమంచి రామలింగారెడ్డిగారు జరుపుట

బెజవాడ, జూలై ౯

నిన్నసాయంత్రం బెజవాడ మునిసిపల్ పరిహద్దులవద్దనున్న మాచవరంవద్ద పుయ్యూరు రాజాగారిచే స్థాపించబడిన శ్రీ రాజా రంగయ్య అప్పారావు కాలేజి శంకుస్థాపనము ఆంధ్రా యూనివర్సిటి వైస్‌చాన్సలరు శ్రీకట్టమంచి రామలింగారెడ్డిగారిచే జరుపబడెను. ఆసభకు బెజవాడ మునిసిపల్ చైర్‌మెన్ శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు అధ్యక్షతవహించి ఇట్లుచెప్పిరి. ఆంధ్రాయూనివర్సిటి ప్రధాన స్థానము ఈవూరపెట్టబడిన తర్వాతవాల్తేరు తీసుకువెళ్లుటవల్ల బెజవాడకుచేసిన అపకారమును స్మరణకుతెస్తూ ఇప్పటికయినా శ్రీ పుయ్యూరురాజాగారు ఈకాలేజీ నిస్థాపించి బెజవాడలోని కొరతనుతీర్చి బెజవాడ పౌరులకు చాలాసహాయముచేసిరనిచెప్పిరి. ఇంతేకాకుండా ఈవిషయంలో బెజవాడ ప్రజలు శ్రీరాజావారికి పరిపూర్ణ సహాయంచేసి ఈకాలేజీని వృద్ధిచేయవలెనని కోరిరి.

శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగా రుపన్యసించుచూ తమకు ఈగౌరవమునిచ్చినందులకు వందనములర్పించిరి. అనేక కారణములవల్ల మొదట బెజవాలో పెట్టిన యూనివర్సిటీని వాల్తేరుకు మార్చినప్పటికిని యేమియు విచారించ నవసరంలేదు. ఈసంవత్సరం ఆంధ్రవిశ్వవిద్యాలయం చాలా అభివృద్ధిలోనున్నది. ముఖ్యముగా ప్రకృతిశాస్త్ర పరిశోధనలో ఆంధ్ర యూనివర్సిటి చాలాకృషిచేసి భారతదేశములోని యూనివర్సిటీలన్నింటిలోకి యెక్కువ పేరుబడసినది. దీనిఖ్యాతివలన యితరయూనివర్సిటీలనుంచికూడా విద్యార్థులు మన విశ్వవిద్యాలయంలోకి ఆకర్షింపబడుచున్నారు

శ్రీ పుయ్యూరురాజాగారు సహజంగా నెమ్మదిఅయినవారు, ఆదర్శప్రాయులు, ఔదార్యవంతులుకనుకనే ఎన్నియిబ్బందులువచ్చిన యీ కాలేజీని తమతండ్రిగారిపేర స్థాపించి పితృఋణమును తీసుకొనుటమేకాకుండా అన్ని దానాలలోకి గొప్పదానమయినటువంటి విద్యాదానమును బెజవాడకుచేసినారు. ఈలాంటప్పుడు బెజవాడ ప్రజలుకూడా తమధర్మమునుగుర్తించి అన్నివిధముల సహాయంచేయవలెను. ఈరోజులలో కాలేజీ పెట్టుటఅంటే అంతతేలికఅయిన విషయంకాదు. కాలేజీవృద్ధిపొందిన కొద్దిఖర్చుకూడా ఎక్కువగును. కనుకనే నిరంతరపోషణానికి అనేకమంది సహాయము అవసరం. విజ్ఞానం విశ్వమానవత్వముతోటి కలయికగలది ఎన్నిదీపాలు మినుకుమినుకుమంటూఆరిపోయినా విజ్ఞానముఅనే దీపం ఎప్పుడూ వెలుగుచూనే యుంటుంది. అట్టివెలుతురుతో సమన్వయముచేసి విజ్ఞానమును వెదజల్లుటకు ఈకాలేజీసర్వశక్తులతో పనిచేయునని ఆశించుచునాను యూనివర్‌సిటీవారు ఈకాలేజీ విషయములో చాలాపురస్కారభావం వహించియున్నారు. కాని భవనములు మాత్రం పూర్తికాకపోలేదు. మాత్రం త్వరగా పూర్తిచేయవలసినది. విశ్వనాథ సత్యనారాయణగారు పద్యము చదివిరి. పాటిబళ్ళ అప్పారావుగారు డాక్టరుశర్మగారు శ్రీనివాసశర్మగారు కాలేజ అభివృద్ధివిషయములనుగురించి వుపన్యసించిరి.

(ఆంధ్రపత్రిక)

ముస్లింలీగులో అశుభ్రత

కొందరిచర్యకు జిన్నాగారి విషాదము

పాట్నా, జూలై ౯

యుద్ధసంఘాలలో పాల్గొనిన కొందరు ముస్లింలీగు నాయకులపై చర్యతీసుకొనవలెనని బీహారుశాఖలీగు అధ్యక్షుడగు ఖా. బ. ఎసు. ఎం. ఇస్మాయిల్ గారు సూచించగా, వారికి జవాబుదెప్పుచు జిన్నాగారు లీగుకు పరిశుభ్రపరుచవలసిన అవసరమున్నది. కొందరునాయకులు తమను తమకున్నమువనకును ఎంతహాని చేయుచున్నారో తెలుసుకొనలేకుండ యున్నారు అనిరి.

హిందుస్థాన్ మ్యూచుయల్
ఇన్షూరెన్సుకంపెనీ లిమిటెట్., మచిలీపట్టణము
నోటీసు
కంపెనీ సాధారణ సమావేశసభ్యులకు

14-7-40 తారీఖున సాధారణసభ్యుల సమావేశమందు నెన్నుకోవలసిన రెండు డైరక్టరస్థానములకు అర్హతకలిగిన అభ్యర్థులవద్దనుంచి నిర్ణీతకాలమందు రెండుమాత్రమే దరఖాస్తులు వచ్చినందున శ్రీయుత గొట్టెపాటిబ్రహ్మయ్య, బెజవాడ గోపాలరెడ్డిగార్లు యీసంవత్సరము కంపెనీపట్టాదార్ల డైరక్టర్లుగా నెన్నుకోబడినట్లు ఎంచడమైనది. గనుక 14-7 40 తారీఖున జరుగనున్న సాధారణసభ్యుల సమావేశమందు పట్టాదార్ల డైరక్టర్ల ఎన్నికలు జరుపబడవని యిందుమూలముగా ప్రచురించడమైనది.

మచిలీ పట్టణము
తేది 6-7-1940

తః రామారావు
జనరల్ మేనేజరు.

నూతన రకములబట్టలు కావలెనా? రండి!

ధర భేదమున్నచో వాపసు తీసుకొనబడును

కైలాస వెంకన్నగారి శంకరయ్య
కింగ్స్ వే, సికింద్రాబాదు.

పుసిరిక లేహ్యము, చవనప్రాశావలేహ్యము, గులకందు, గులాబు శర్బతులు

శిలాప్రవంగము
(Silapravanga)

అన్నివిధములైన భస్మములు, రసాయనములు, మాత్రలు, చూర్ణములు, ఆసవారిష్టములుకలిగి అందరిచే ఆదరించబడిన కంపెనీ.

శ్రీధూత పాపేశ్వర సెన్వేల్ (లిమిటెడ్)

నోటు:-ఒకేసారి తీసుకొనదలచినవారు మా ఏజన్సీతీసుకొనదలచినవారు నేడేఆఫీసులో కలువవచ్చును.

హెడ్డాఫీసు:—హరిపంత్ పన్సేలేకర్ దవాఖానా

194 సుల్తాన్ బజారు, మార్కెట్టుసమీపమున, హైదరాబాదు-దక్కన్.

బ్రాంచీలు:—గుజరాత్ జనరల్‌స్టోర్, జుమ్మామసీదుయెదుట, సికింద్రాబాదు.

నిత్యావసరములలో ఒకటి

మీ భర్త పనినుండి, మీ పిల్లలు బడినుండి, యింటికి రాగానే వారికి టీ తయారుచేసి యిచ్చుటమీ విధి. కాబట్టి ప్రతిరోజు మీ యింట్లో టీ పార్టీ అన్నమాట—సంసార ఆనందమునకు ముఖ్య మిదియే. మీ యింటిలో వలెనే అనేక యిండ్లలోకూడా అదే విధముగా యిదే సమయమున యీలాటి సంతోషకర విషయమే జరుగుచున్నదని నమ్ముడు!

మనము ఇండియాటీ నేత్రాగుదము

తేనీరు తయారుచేయు విధం—మంచినీటిని మరుగ కాచవలయును. పరిశుభ్రమైన పాత్రను కొద్దిగా వెచ్చచేయుడు. మనిషికొక చెమిచా చొప్పున, ఎంతమందికి తేనీరు కావలయునో అన్నిచెమిచాల తేయాకుతో, మరొక చెమిచా తేయాకు ఎక్కువగా చేర్చి ఆ పాత్రలో వేయుము. కాగుచున్ననీరు సలసల మరుగగానే ఆ నీటిని ఆ తేయాకు పాత్రలో పోయుడు. అయిదు నిమిషములు అట్లుండనిచ్చి, ఆ తేనీరును కప్పులలో పోసి పంచదారను కలిపి సేవించుడు.

ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డువారిచే ప్రకటించబడినది I. K. 115

ఇండియా తేయాకుల్లో శ్రేష్ఠములు

లిప్టన్‌వారి వైట్ లేబిల్, టీగరల్, జాకూజాటీలు

పాండురంగ
బ్రాహ్మీ తలనూనె
ట్రేడ్ P మార్కు

యీతలనూనె 21 వనమూలికలతో శాస్త్రోక్తముగా తయారుచేయబడి శరీరమునకు, మెదడుకును చల్లదనమునిచ్చి శిరోజములను వృద్ధిచేయును, మనోహరమైన సువాసనను గల్గియున్నది. యీ సుప్రసిద్ధతైలము లోకవ్యాప్తిచెంది అనేక యోగ్యతాపత్రములను బొందియున్నది.

మావద్ద ఉసిరిక నూనె, మసాలనూనె, నవరత్ననూనె వగైరాలు సర్వదా లభింపగలవు.

స్టాకిస్టులు:-కింగ్ అండ్ కో., స్టేషన్‌రోడ్, హైదరాబాదు-దక్కన్.

పాండురంగ ప్రాడక్ట్సు, వాడీ-జంక్షన్.

తామెప్పుడైన హైదరాబాదునకువేంచేసినచో నాంపల్లి రాయల్‌హోటల్‌ను మరువకుడు [ఫోన్ నెం. ౩౮౬౨] అక్కడ ఉత్తమమైన ఏర్పాట్లు గలవు.

సంవత్సరము చందా
౬ రూపాయలు
ఆరుమాసాలకు
౩ రూపాయలు
బ్రిటిషిండియాలో
సం॥ చందా
౭-౮-౦ రూ॥లు.
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only
Popular Paper
That reaches
The masses
In the Dominions
Best Medium
for
Advertisement

Volume 15 | **Hyderabad-Dn.** | **Monday 15 July 1940** | **Number 21**



విమానాలనుండి ఆకాశచ్ఛత్రాలలో క్రిందికి దిగు జర్మను యుద్ధసైనికుడు ఇట్లుండును. అతని వెంట (౧) అవసరమైన చోటికి శీఘ్రముగాపో వుటకు సైకిలు, (౨) విషవాయుకవచము, (౩) భూతలద్దము అలోదు, (౪) తనపటాలమునుంచి వార్తలువినుటకు రేడియోసెట్టు, (౫) మంచినీళ్ల సీసా, (౬) ఒక గుడారము, (౭) మరతుపాకి.

యుద్ధవార్తలు

(మొదటిపేజీ తరువాయి)

మైత్రిని ప్రధానముగ భావించుచున్నారనియు: టర్కీ క్షేమమునకై సన్నాహములు జరుగుచున్న వనియు, టర్కీ స్వాతంత్ర్యమును భంగపరచవ చ్చువారిని సేనలతో ఎదుర్కొని పోరాడగల మనియు డాక్టర్ సైదాంగారు చెప్పిరి. టర్కీ శాసనసభవారు సైదాంగారి ప్రభుత్వమందు విశ్వాసమున్నదని వెల్లడించుతీర్మానము నామోదించిరి. టర్కీలో పరిస్థితులను జాగ్రత్తగా గమనించుచుండుటకై, జర్మనీప్రభుత్వప్రతినిధి హెర్ వాన్ పేపను గారు అంకారాకు జూలై ౧౨ వ తేదినాటికి చేరిరి.

హంగరీ

ఇంక రుమేనియానుండి హంగరీ కోరుచున్న ట్రాన్సిల్వేనియా సమస్యఉన్నది. హంగరీ ఇపుడు ఆప్రదేశమును కోరుచున్నది. దానికై హంగరీరుమేనియాతో యుద్ధమునకు దిగుచో రుమేనియాలో చమురు రుమేనియాకే అవసరమగును కాబట్టి జర్మనీకిపోదు. అందువలన జర్మనీ బాల్కనుప్రాంతములో మరొకయుద్ధము తనకు కావలసినచమురును రానీయకుండ ఆటంకపరచే ఘటితముగలది జరుగకుండునట్లు జాగ్రత్తవహించుచున్నది: ఈవిషయమై హంగరీ ప్రధాని టెలెకీ గారును, విదేశాంగమంత్రి కాకీగారును జూలై ౯ వ తేదిలయందుచేరి జర్మనీకిపోయిరి అక్కడ ౧౦వ తేది మ్యూనిక్‌లో హిట్లరు, ఇటలీ విదేశాంగమంత్రి కౌంట్ సియానో గర్లతో కలిసి సంభాషణలుజరిపిరి. జూలై౧౧వ తేదికి హంగరీమంత్రులుతిరిగి స్వదేశమునకు చేరుకొనిరి. జర్మనీ చాలఆదరముతో తమమాటలనువినెనని టెలెకీ గారు తెల్పినారు. రుమేనియా పశ్చిమసీమలో కొద్దిభాగమును హంగరీకియవలసినదిగ ఇపుడు జర్మనీ రుమేనియాను కోరవచ్చునని ఊహాలుగలవు. కాని ప్రస్తుతమునకు తొందరపెట్టవలదనియు, ముందు యూరోపుఅంతయు ఇటలీజర్మనీలచే పునర్నిర్మాణము చేయబడుననియు అపుడు హంగరీవారి శౌర్యమునకు తగినగౌరవస్థాన మీయబడుననియు హిట్లరు సియానోగార్లు హంగరీవారికిఆశపెట్టినట్లు చెప్పుచున్నారు.

రుమేనియా

ఇక రుమేనియా ప్రభుత్వవిధానము అంతకంతకు ఎక్కువగా నాజీ జర్మనీకి బలమొసగునట్లున్నది రుమేనియాలో ఇకమీదట యూదులు వార్తాపత్రికలసంబంధమైనపనులు చేయరాదని నిషేధించబడినవి. రుమేనియాలో పెట్రోలు కంపెనీల యజమానులతో చేరిన బ్రిటిషువారు తమభాగాలను రష్యావారికి అమ్మజూచుచున్నారని తెలిసి రుమేనియా ప్రభుత్వమువారు జూలై౯వ తేదిరాత్రి సమావేశమై ఆట్లు రుమేనియాలోని చమురుకుసంబంధించిన కంపెనీలవాటాలను విదేశీయులకు అమ్మకూడదని ఆజ్ఞను గావించినారు. రుమేనియానుండి బ్రిటను, ఫ్రాన్సు, హాలెండులకు చమురు దాన్యాబునదిమీదుగా గొనిపోవుచున్నవోడలను అపుటకై రుమేనియా ప్రభుత్వమును జర్మనీవారు ఒత్తడిచేసినారు. ఇంతలో రుమేనియాప్రభుత్వమందు ఒక సభ్యుడగు ఐరన్ గార్డు నాయకుడు ప్రొఫెసరు హోరియాసీమాగారు రాజీనామానిచ్చినారు.

యుగోస్లావియా

౨౦ ఏండ్లుగారష్యాకును యుగోస్లావియాకును లేని రాజకీయసంబంధము మరల ఏర్పడినది. ఒకదేశమువారు మరియొకదేశములో తమప్రతినిధులను ఏర్పాటుచేసికొనినారు, యుగోస్లావియా బాల్కనులలో చేరినది,

ఈజిప్టు

ఈజిప్టు బ్రిటిషువారికి సహాయము చేయుచున్నచో ఇటలీవారివల్ల ఈజిప్టుకు చాలబాధతప్పదని ఇటలీవారు ఈజిప్టును బెదరించినట్లు బ్రిటిషువిదేశాంగమంత్రి హాలిఫాక్సు గారు జూలై౧౧వ తేది బ్రిటిషుపార్లమెంటు లార్డులసభలో తెలిపి, ఇటలీపై యుద్ధము చేయవలసినదిగ బ్రిటిషువారింతవరకు ఈజిప్టును బలవంతపరచలేదుగాని, ఈజిప్టుతో స్నేహముగల బ్రిటనుపై ఇటలీయుద్ధమునకు దిగుటవల్ల ఈజిప్టుకు ఉపద్రవము కలుగకుండ కాపాడుటకై ఈజిప్టులోనుండి బ్రిటిషుసేనలు ఇటలీపై పోరాటము సాగించగలవని చెప్పిరి.

పాలెస్టయిను.

పాలెస్టయినులో అరబ్బులను యూదులను ఇటలీచర్యను ద్వేషించుచు బ్రిటిషువారికే అనుకూలముగనున్నారని హాలిఫాక్సు గారుచెప్పిరి. టర్కీయుద్ధములో దిగనిదికూడ బ్రిటిషువారి సమ్మతిప్రకారమే ఉన్నదనిరి. తూర్పుఆఫ్రికాలోను, ఉత్తర ఆఫ్రికాలోను, అబిసీనియాలోని ఇటలీ సైనికబలమునకు విఘాతముకలిగించు చర్యలన్నిటిని ఒకకట్టుపైజరుగునట్లు చేయుటకు బ్రిటిషుప్రభుత్వము యత్నించుచున్నదని.

ఫ్రాన్సు

ఫ్రాన్సురాజ్యాంగమును సవరించుటకు పెటెయినుగారి ప్రభుత్వమునకు సర్వాధికారమీయవలెనను సూచన లీబ్రన్‌గారి అధ్యక్షతనజూలై౯వ తేది జరిగిన మంత్రివర్గసమావేశములో ఆమోదించబడెను. ఈసూచనను ఫ్రెంచిప్రజాప్రతినిధిసభయు, సెనేటున్ను ఆమోదించెను. మొదటిసభలో అనుకూలముగ ౩౯౫ఓట్లు, రెండవసానిలో అనుకూలముగ ౨౨౫ ఓట్లు ప్రతికూలముగ ఒక ఓటు జూలై౧౦వ తేది ఈరెండుసభల సంయుక్తసమావేశములో వరుసగా ౫౬౯-౮౦ అనుకూల ప్రతికూలములైన ఓట్లతో పైతీర్మానము ఆమోదించబడెను. తర్వాత లీబ్రన్ గారు తీసివేయబడిరి. ఆస్థానమును ప్రధానమంత్రి అధికారముతోసహా పెటెయిను గారు స్వీకరించిరి. పెటెయినుగారు యిష్టమువచ్చిన మంత్రులను నియమించుటకును, తీసివేయుటకును, సంధులను చేసికొనుటకును ఆమోదించుటకును, పెటెయిను గారికి అధికారమిచ్చునట్టియు క్రొత్త రాజ్యాంగమును క్రొత్తగానిర్మించబోవు ఫ్రెంచి అసెంబ్లీ ఆమోదించకపూర్వమే పెటెయిను గారు తమఅధికారము నిలాయింపలేని స్థితివచ్చునో లవల్‌గారు ఆస్థానమునకు వచ్చుటకును అధికారమిచ్చునట్టియు మూడుశాసనములు చేయబడినవి. శాసనసభల ఆమోదము పొందక యుద్ధమునుమాత్రము పెటెయినుగారు ప్రకటించరాదు. మొత్తముమీద పెటెయిను గారొక డిక్టేటరువలె నుండగలరు. ఇపుడు ఫ్రెంచిప్రభుత్వము జర్మనీవశమందున్న ఫ్రాన్సుభాగములో వర్సేలీసునుండి పనిచేయవలెనని జర్మనుఅధికారుల అనుమతికోరెను. ఈరాజ్యముపై ప్రతిఘటించవలెనని అభిప్రాయమును కనుగొను యత్నముకూడ చేయబడుచున్నది.

ఐర్లాండు

ఐర్లండు విషయములో డివెలరాగారును అల్స్టరుప్రధానియు ప్రకటించిన అభిప్రాయములనుబట్టి తేలినదేమనగా, అల్స్టరుబ్రిటనుతో కలిసి పోరాడును. డివెలరాగారిక్రిందనున్న ఐరుమీదికి జర్మనీ బ్రిటనుపైకిపోవుటకు స్టేషనుగా చేసికొనుటకు వచ్చినను! జర్మనులను దిగకుండచేయుటకు బ్రిటిషువారే మొదటనే ఐర్లండులోకి తమ సేనలను పంపినను ఐరు సేనలు ఆదిసాగకుండప్రతిఘటించును. బ్రిటిషువారు దీనివిషయమై ఏమిచేయవలెనాయని ఆలోచించుచునేయున్నారు.

ఫ్రెంచినౌకలు

నోవాస్కోషియాలో హాలిఫాక్సువద్దనున్న "పాశ్చర్" అనుఫ్రెంచిఓడ బ్రిటిషువారికి చిక్కకుండుటకై దానిని ముంచివేయ యత్నించుచుండగా, బ్రిటిషువారు గమనించిఆపిరి "ఇల్ డీఫ్రాన్సు" అనుఫ్రెంచిఓడ సింగపూరులో ఆపబడినది. మార్టినికువద్ద ఫ్రెంచిఓడలచుట్టు బ్రిటిషుముట్టడిని తప్పించుటకు అమెరికావారు జోక్యము పుచ్చుకొనుచున్నారు. ఫ్రెంచిఓడలను ఆదీవినుండి తొలగించి తటస్థరాజ్యాల రేవులలో బంధించియుంచవలెనని అమెరికాసూచన.


విమానాలదాడులు

జూలై౨వతేదినుండి ౧౦వతేదివరకు ఉదయము మధ్యాహ్నము, సాయంకాలము, రాత్రివేళలయందు జర్మనువిమానాలు బ్రిటనుపైకిదాడివెడలి అపరిమితముగా బాంబులువేసివచ్చుచున్నవి ;అట్టి ౩౮విమానాలను ౧౧వ,౧౨వ తేదులలో బ్రిటిషువారు క్రిందకూల్చిరి. మొత్తము జూనుగ౧వ తేదినుండి (విమానాలదాడి ప్రారంభమైన నాటినుండి) ౧౧౦ జర్మనువిమానాలను కూల్చిరి.

బ్రిటిషువారును ప్రతిరోజు పగలు రాత్రిళ్లుకూడ జర్మనీపైనను, జర్మనీవశమైన రాజ్యాలమీదను విమానాలలోఎగురుచు సైనిక ప్రాముఖ్యముగలవాటిపై బాంబులు వేయుచునేయున్నారు. ఈ దాడులతీవ్రత అంతకంతకు హెచ్చుచున్నది.

ఇటలీ

ఇటలీతో బ్రిటనుయుద్ధములో కూడ పరస్పరము దక్షిణఆఫ్రికాలో ప్రదేశములపై విమానాలనుండి బాంబులదాడులు జరుగుచున్నవి. జూలై ౯వ తేది మధ్యధరాసముద్రంలో బ్రిటిషువారుఒక ఇటలీఓడకు దెబ్బవేసిరి. ఇంతలో అది ఒడ్డుకు తప్పించుకొనిపోయెను. జూలై౧౦వ తేది బ్రిటిషు విమానాలుపోయి సిసిలీలో ఒకఇటలీయుల రేవుకుపోయి ఆచటనున్న డిస్ట్రాయరులకు ఓడపై బాంబులువేసియుంచెను లిబియాలో బ్రిటిషుసేనలిపుడు ౩౫౦౦౦ చదరపుమైళ్ళు ఆక్రమించియున్నవి ఇంతకంటె గొప్ప విశేషాలేవియు లేవు.



ఇటీవలనే బ్రిటిషు మంత్రివర్గమువారిచే మిడ్లెండు ఫ్యాక్టరీలో తయారుచేయబడిన ట్రాయిజరుటాంకు దీనివేగమును ఇసుకబస్తాలపై పరీక్షించుచున్నారు.

సికింద్రాబాదు (దక్కను) షహారేకరు

తిరుమలగిరిలో నివసించే షంషేర్ ఖాన్ అనే అతడు తనభార్యపై కొంత అనుమానంపొంది తటాలున కోపముతెచ్చుకొని కత్తిచేతపట్టి చటుక్కున తనభార్యముక్కును ఎగురమీటినాడు. పోలీసువారు హాజరైనారు, సికింద్రాబాదుకోర్టులో నిందితునిపై చాలానుచేసినారు.

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press. Hyderabad-Dn. Editor: S Prathapa Reddy B. A. B. L.